Email:prajamantalu@gmail.com www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 155

పేజీలు - 8 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

మంగళవారం 12, డిసెంబర్-2023

అధికారుల ఉదాసీనతతో ఇష్టారాజ్యంగా బోర్ల తవ్వకాలు



3లో..

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

# 370 ఆర్టికల్ రద్దు సమర్థనీయమే

- రద్దు నిర్ణయం రాజ్యాంగబద్ధమే
- ఆర్టికల్ రద్దుకు రాష్ట్ర అనుమతి అవసరం లేదు
- జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక సార్వభౌమాధికారం లేదు
- ఈ ఆర్టికల్ తాత్కాలిక ఏర్పాటు మాత్రమే
- కాశ్మీర్ అన్ని రాష్ట్రాలతో సమానమే
- లద్దాఖ్‌ను కేంద్రపాలిత ప్రాంత చేయడం సరైనదే
- రాష్ట్రపతి తీసుకున్న నిర్ణయాన్ని ప్రశ్నించలేం
- కాశ్మీర్ స్వయంప్రతిపత్తిపై సుప్రీ ధర్మాసనం తీర్పు
- త్వరగా కాశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించాలన్న సిజెఐ



**న్యూఢిల్లీ,డిసెంబర్11 :** జమ్ముూకాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370 రద్దును సుప్రీంకోర్టు సమర్థించింది. ఇది రాజ్యాంగబద్ధమే అని సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఆర్టికల్ 307 రద్దుని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం సమర్థించింది. ఇది కేంద్ర ప్రభుత్వ నిర్ణయమని, పార్లమెంటు నిర్ణయాన్ని కొట్టిపారేయలేమని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ వివరి ంచారు. జమ్మూ కశ్మర్ భారతదేశంలో చేరినప్పుడు సార్వభౌమాధికారం లేదని, కేంద్రం తీసుకునే ప్రతి చర్యనూ సవాలు చేయకూడదని సీజేఐ పేర్కొన్నారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్‌లు తీర్పు వెలువరించారు. ఆర్టికల్ 370ని రద్దు చేయడా నికి కేంద్రానికి రాష్ట్రం అనుమతి అవసరం లేదని సీజేఐ పేర్కొన్నారు. ఇదే సందర్భం లో జమ్మూ,కాశ్మీర్‌లో వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. జమ్మూకశ్మీర్ అంశంలో రాష్ట్రపతి ప్రకటనపై జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా ఆర్టికల్ 370 రద్దుపై కేంద్రం వాదనలను సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. ఆర్టికల్ 370 అనేది తాత్కాలిక నిబంధన మాత్రమే అని, శాశ్వతం కాదని స్పష్టం చేసింది. ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం సోమవారం తమ నిర్ణయాన్ని ప్రకటించింది. రాజ్యాంగబద్ధంగానే ఆర్టికల్ 370 రద్దు నిర్ణయం జరిగిందని తెలిపింది. రాజ్యాంగంలోని మిగతా 3లో..

# విద్యుత్‌శాఖలో రూ.85 వేల కోట్లు అప్పు

- తెలంగాణలో ప్రతిశాఖపైనా శ్వేతపత్రం
- రైతుబంధు సకాలంలో అందచేస్తాం
- వందరోజుల్లో ఆరు గ్యారెంటీల అమలు
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**సిద్దిపేట,డిసెంబర్11 :** విద్యుత్‌శాఖలో రూ.85 వేల కోట్లు అప్పు ఉందని, తెలంగాణలో ఉన్న ప్రతి శాఖపై శ్వేతపత్రం విడుదల చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బిఆర్ ఎస్ పదేళ్ల పాలన నచ్చక కాంగ్రెస్‌కు ప్రజలు అవకాశం ఇచ్చారని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంత్రిగా పొన్నం ప్రభాకర్ మొదటిసారిగా సిద్ధిపేటకు వచ్చారు. దీంతో కాంగ్రెస్ శ్రేణులు పొన్నానికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. బిసి బంధుపై సమీక్షించి ఆలోచన చేస్తామని, మూడు రాష్ట్రాల్లో గెలిచినా ఇప్పటికి బిజెపి సిఎంలను నియమించలేదని పొన్నం చురకలంటిం చారు. ఆర్‌టిసి కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.అనేక బాధ్యతల ద్వారా ఎదిగానని.. ఎప్పటికీ ప్రజలకు, కార్యకర్తలకు అందు బాటులో ఉంటానని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. మనముందు ఉన్న కర్తవ్యం పెద్దది అని.. గత పాలకుల తీరు నచ్చక కాంగ్రెస్‌కు అవ కాశం ఇచ్చారన్నారు. ఆరు గ్యారంటీల్లో రెండు అమలు చేస్తున్నామని చెప్పారు. ఆచరణలో లోపాలను ప్రతి 15 రోజులకోసారి సమీక్షిం చుకుని ముందుకు వెళతామన్నారు. రోజు 45 లక్షల మందిని, 35 లక్షల కిలోమీటర్లు ఆర్టీసీ తిరుగుతుందని తెలిపారు. ఆర్టీసీని మరింత ప్రజలకు చేరువ చేస్తామన్నారు. జిల్లా అభివృద్ధి విషయంలో మంత్రిగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా బాధ్యత తీసుకుంటానన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం మన భాద్యతగా కార్యకర్తలు పని చేయాలని సూచించారు. వంద రోజుల కాలంలో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా పని చేస్తామన్నారు. సమస్య ఉంటే పార్టీ ఏదైనా తమ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉం టాయన్నారు. నియం తృత్వం తమ విధానం కాదన్నారు. గూగుల్ మ్యా ప్‌లు నీళ్ళల్లోకి తీసుకు పోతున్నాయని.. గూగుల్‌కు లెటర్ రాయాలని కలెక్టర్‌కు ఆదేశిం చానన్నారు. గౌరవెల్లి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయమని చెప్పాన న్నారు. బీసీ బందులో అవకతవకలపై సమీక్ష జరు పతామన్నారు. విద్యుత్ శాఖకు మాత్రమే 85 వేల కోట్ల అప్పు ఉందని తెలుస్తోందన్నారు. గత ప్రభుత్వం రైతుబంధు ఎప్పుడూ డిసెంబర్ చివరి వారంలో ఇచ్చిందని.. ఖచ్చితంగా రైతులకు రైతుబందు ఇస్తామన్నారు. ప్రతి శాఖకు సంబంధించి వైట్ పేపర్ రిలీజ్ చేస్తామన్నారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం, సంస్థ మనుగడ కోసం కృషి చేస్తామన్నారు. పార్టీ శ్రేణులు, పోటీ చేసిన అభ్యర్థుల ఆధ్వర్యంలోనే పార్టీ కార్యక్రమాలు జరుగుతాయని.. వర్గాలకు, విభేదాలకు తావివ్వద్దని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

## కాశ్మీర్‌లో ఎన్నికల నిర్వహణ

- రాష్ట్రప్రతిపత్తిని పునరుద్ధరించాలి
- 370 రద్దు నేపథ్యంలో సుప్రీం ఆదేశాలు



**న్యూఢిల్లీ,డిసెంబర్11 :** జమ్ముకశ్మీర్ లో ఆర్టికల్ 370 రద్దు నిర్ణయాన్ని సమర్థిస్తూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన తరుణంలో అక్కడ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలని ధర్మాసనం ఈసీని ఆదేశించింది. కశ్మీర్ రాష్ట్ర హోదాను త్వరగా పునరుద్ధరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించింది. 2024 సెప్టెంబర్ 30కల్లా ఎన్నికలు పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం 2019 ఆగస్టులో లడఖ్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా విభజించాలనే నిర్ణయాన్ని సమర్థించింది. తీర్పు నేపథ్యంలో అక్కడ భద్రతను కట్టుదిట్టం చేశారు. కోర్టు నిర్ణయాన్ని గౌరవించాలని బీజేపీ కోరింది. శాంతిభద్రతలకు విఘాతం కలిగించబోమని నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా తెలిపారు. ఆర్టికల్ 370 రద్దును వ్యతిరేకిస్తూ కూటమిగా జమ్ము-కశ్మీర్ పార్టీలు ఏర్పడ్డాయి. గుప్కార్ అలయన్స్ పేరుతో సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. పిటిషన్లపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరిపింది. ఈ ఏడాది ఆగస్ట్ 2 నుంచి ధర్మాసనం సుదీర్ఘంగా విచారణ జరిపింది. 2019 ఆగస్టు 5న ఆర్టికల్ 370 రద్దు చేస్తూ పార్లమెంట్ నిర్ణయ మిగతా 3లో..

## భారత్‌లో కాశ్మీర్ విలీనానికి మెలిక

- 370 ఆర్టికల్‌తో ప్రత్యేక అధికారాలు
- ఆనాడే కొంత భాగాన్ని ఆక్రమించిన పాక్



**న్యూఢిల్లీ,డిసెంబర్11 :** జమ్ము కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీం కోర్టు సోమవారం కీలక తీర్పు వెలువరించింది. ఇది కేంద్ర ప్రభుత్వ నిర్ణయమని, ఆర్టికల్ 370 రద్దుపై పార్లమెంట్ నిర్ణయాన్ని కొట్టిపారేయలేమని సీజేఐ డీవై చంద్రచూడ్ తెలిపారు. జమ్ము కశ్మీర్ భారతదేశంలో చేరినప్పుడు సార్వభౌమాధికారం లేదని, దీంతో కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని సవాలు చేయకూడదని ఆయన అన్నారు. ఇతర రాష్ట్రాలకు భిన్నంగా అంతర్గత సార్వభౌమాధికారం లేదని చెప్పారు. ఈ మేరకు రాజ్యాంగంలో కూడా ప్రస్తావని లేదని సీజేఐ చంద్రచూడ్ స్పష్టం చేశారు. అయితే అసలు ఆర్టికల్ 370 అంటే ఏమిటన్న దానిపై చాలామందికి అనుమానాలు ఉన్నాయి. 1947లో భారతదేశానికి స్వాతంత్రం వచ్చింది. ఆ తర్వాత దేశంలో ఇంకా కొన్ని ప్రాంతాలు చిన్న చిన్న రాజ్యాలుగా ఉండేవి. దీంతో వాటిని భారత యూనియన్‌లో కలుపుకోవడానికి నాటి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అలా అనేక సంస్థానాలు దేశంలో విలీనం అయ్యాయి. నిజాం అధీనంలో ఉన్న హైదరాబాద్ రాష్ట్రాన్ని ఈ క్రమంలోనే భారతదేశంలో విలీనం చేశారు. ఈ క్రమంలోనే స్వతంత్ర రాజ్యంగా ఉన్న జమ్ము కశ్మీర్‌ను కూడా భారత్‌లో విలీనం చేయడానికి అప్పటి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కానీ జమ్ము కశ్మీర్‌ను భారత్‌లో కలపడానికి ఆ ప్రాంత రాజుగా ఉన్న మహారాజా హరి సింగ్ మూడు షరతులు విధించారు. అవి విదేశీ వ్యవహారాలు, రక్షణ, కమ్యూనికేషన్స్. ఈ క్రమంలోనే జమ్ము కశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించడంపై చర్చలు జరిపారు. జమ్ము కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే విధంగా ఆర్టికల్ 370ని తీసుకొచ్చారు. అయితే ఇంతలోనే భారత్‌తో విడిపోయిన పాక్ దాడి చేసి కాశ్మీర్‌లోని కొంత భాగాన్ని ఆక్రమించింది. అప్పుడున్న పరిస్థితుల్లో నెహ్రూ నిస్సహాయంగా ఉండిపోయారు. ఆక్రమించిన కాశ్మీర్ భాగమే ఇప్పుడు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌గా మిగిలింది. ఈ ఆర్టికల్ 370ని షేక్ అబ్దుల్లా రూపొందించారు. దీనిని ఆమోదించడంతో జమ్ము కశ్మీర్ భారతదేశంలో విలీనం అయింది. కానీ జమ్ము కశ్మీర్‌కు ఆర్టికల్ 370 కింద కొన్ని ప్రత్యేక అధికారాలు, ప్రతిపత్తిని కల్పించారు. రాష్ట్రపత్తి ఉత్తర్వు ఆధారంగా 1954 మే 14 నుంచి ఇది అమల్లోకి వచ్చింది. 1956 ఫిబ్రవరి 11- 1994 ఫిబ్రవరి 19 మధ్య నలభై ఏడు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఆర్టికల్ 370 ప్రకారం రక్షణ, విదేశీ వ్యవహారాలు, ఫైనాన్స్ అండ్ కమ్యూనికేషన్ల విషయాల్లో మినహా ఇతర అంశాల్లో జమ్ము కశ్మీర్‌లో చట్టాలను అమలు చేయాలంటే పార్లమెంట్‌కు అక్కడి రాష్ట్రప్రభుత్వం ఆమోదం తప్పనిసరిగా ఉండాలి. అలాగే జమ్ము కశ్మీర్‌కు భారత్ రాజ్యాంగంతోపాటు మరో ప్రత్యేక రాజ్యాంగం కూడా ఉంటుంది. జమ్ము కశ్మీర్ ప్రజల పౌరసత్వం, ఆస్తి యాజమాన్యం, ప్రాథమిక హక్కుల చట్టం దేశంలోని మిగిలిన ప్రాంతాల వారికి భిన్నంగా ఉంటుంది. ఆర్టికల్ 370 ప్రకారం ఇతర రాష్ట్రాల వారు జమ్ము కశ్మీర్‌లో ఆస్తులు కొనుగోలు చేయలేరు. అలాగే అక్కడ ఆర్థిక అత్యవసర పరిస్థితిని ప్రకటించే అధికారం కూడా కేంద్ర ప్రభుత్వానికి లేదు. భారతదేశం నుంచి విడిపోయిన తర్వాత జమ్ము కశ్మీర్‌ను తమలో విలీనం చేసుకోవడానికి పాకిస్థాన్ అనేక ప్రయత్నాలు చేసింది. ఆర్టికల్ 370 ప్రకారం షరతులతో జమ్ము కశ్మీర్ భారత్‌లో విలీనం అయింది. అప్పటి నుంచి కశ్మీర్ విషయమై భారత్, పాకిస్థాన్ మధ్య నిత్యం వివాదం రగులుతునే ఉంది. ఆర్టికల్ 370 ప్రకారం జమ్ము కశ్మీర్‌లో భారత చట్టాలను నేరుగా మిగతా 3లో..

## వరుస సమీక్షలతో సిఎం రేవంత్ బిజీ



- ఉద్యోగ ఖాళీలు...భర్తీలపై ఆరా
- పూర్తి వివరాలతో రావాలని టీఎస్‌పీఎస్సీకి ఆదేశాలు
- రైతుబంధు చెల్లింపులపై అధికారులతో సమక్ష

2లో..

## తెలంగాణలో వ్యవసాయ ఉత్పత్తులు పెరగాలి

- లోపాలను సరిదిద్దుకుని ముందుకు సాగాలి
- అధికారులకు మంత్రి తుమ్మల సూచన

2లో..

## ప్రజానాడి



## మేడిగడ్డలో తప్పుచేసిన వారికి శిక్ష తప్పదు

- తెలంగాణలో నీటిపారుదల రంగానికి ప్రాధాన్యం
- పారదర్శకంగా ప్రాజెక్టుల వివరాలు ఉండాలి
- జలసౌధలో అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష



**హైదరాబాద్,డిసెంబర్11 :** కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని మేడిగడ్డ లక్ష్మి బ్యారేజ్‌లో తప్పు చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. మేడిగడ్డ కుంగుబాటు, డిజైన్ లోపం తదితర అంశాలపై ఆరా తీసారు. సోమవారం నాడు జలసౌధలో నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ శాఖలకు సంబంధించిన కీలక అంశాలపై మంత్రి చర్చించారు. ఈ సమావేశంలో ఈఎన్సీ మురళీధరతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రాజెక్టుల వారీగా మంత్రి ఉత్తమ్ సమీక్ష చేశారు. ప్రాజెక్టులకు అవుతున్న విద్యుత్ వినియోగంపై మంత్రి ఆరా తీశారు. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టు తదితర ప్రాజెక్టులపై లోతుగా సమీక్ష జరిపారు. ఈ శాఖకు సంబంధించిన అధికారులతో మంత్రి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇరిగేషన్ శాఖపై ఉత్తమ్ ముందు అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మిగతా 3లో..

ప్రభుత్వ ఆస్తులను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

# ధ్వంసం చేయడం బాధాకరం

- మాజీ ఏం. పి బోయినపల్లి వినోద్ కుమార్



**హైదరాబాద్ డిసెంబర్ 11 (ప్రజా మంటలు) :** ప్రభుత్వ ఆస్తులను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధ్వంసం చేయడం బాధాకరమనీ, దేశంలో అత్య ంత ప్రతిష్టాత్మకంగా ఎమ్మెల్యేల కోసం క్యాంప్ కార్యాలయాలను నిర్మించిన ఘనత అప్పటి సీఎం కేసీఆర్ కే దక్కుతుందని మాజీ ఏం పి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీం నగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమా ర్, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ విప్ గువ్వల బాలరాజు, పార్టీ కార్మిక విభాగం అధ్యక్షులు రాంబాబు యాదవ్, ఇన్చార్జ్ ఎల్.రూప్ సింగ్, మార్క్ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి సోమవారం తెలంగాణ భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొ న్నారు.ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల శంకు స్థాపన, ప్రారంభోత్సవాల శిలాఫలకాలను కాం గ్రెస్ పార్టీ కార్యకర్తలు ధ్వంసం చేశారు. హను మకొండ, అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యా లయాల శిలాఫలకాలను... ముఖ్యమంత్రి క్యాం ప్ కార్యాలయం ప్రగతి భవన్లో ఉన్న శిలా ఫలకంపై కేసీఆర్ పేరును మట్టితో చెరిపివేయడం వంటి దుశ్చర్యలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్పడ్డారు.ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ఇలాంటి చర్యలు ఏమాత్రం ఆమోదయోగ్యం కావు. శిలాఫలకాలను ధ్వంసం చేసిన వారిపై కేసులను నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల చేత ధ్వంసమైన ఎమ్మెల్యే క్యాంప్ మిగతా 3లో..

## రైతు సంక్షేమం కొనసాగించాలి



**నిజామాబాద్,డిసెంబర్11 :** రైతు సంక్షేమంతో కెసిఆర్ ప్రభుత్వం ముందుకు సాసాగిందని, అదే కొనసాగాలని బిఆర్ఎస్ కోరుకుంటోందని మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. సకల జనుల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగింని అన్నారు. రైతుల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. రైతులకు అండగా నిలిచేలా పెట్టుబడి పథకం దేశం ఎక్కడైనా అమలు చేస్తున్నారా చెప్పాలన్నారు. రైతుబంధును కొనసాగించాలని, త్వరగా రైతులను ఆదుకోవాలని అన్నారు. ప్రతి వర్గానికి చేదోడువాదోడుగా నిలిచేలా పథకాలు అమలు చేసిన ఘనత కెసిఆర్దనిఅన్నారు. బంగారు తెలంగాణ సాధన కోసం సీఎం కేసీఆర్ నిరంతరకృషి చేశారన్నారు. తండాలన్నీ కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత గతంలో ఎప్పుడైనా జరిగిందా అని అన్నారు. తండాలకు ఎన్నికలు జరిపిన ఘనత కెసిఆర్దన్నారు.

## మహిళలతో కలసి బస్సులో రేణుక ప్రయాణం

### ఇక బిఆర్ఎస్కు రెస్ట్ తప్పదని ఎద్దేవా

**హైదరాబాద్,డిసెంబర్11 :** కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. సోమవారం గాంధీ భవన్ నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళలతో కలిసి రేణుకాచౌదరి బస్సులో ప్రయాణించారు. లక్డీకాపూల్ వరకు ఆమె ప్రయాణించారు. ఈ సందర్భంగా ఉచిత బస్సు పథకాన్ని కేంద్రమాజీ మంత్రి మహిళలకు వివరించారు. అనంతరం రేణుకా చౌదరి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వాళ్ళని చూస్తే జాలి వేస్తోందన్నారు. బీఆర్ఎస్ నేతలు ఇక రెస్ట్ తీసుకోవా లని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ వాళ్ళకి రాని ఆలోచనలు తమకు వస్తున్నాయని కుళ్లుకొంటున్నారన్నారు. ఉచిత బస్సు వల్ల మహిళలకు, విద్యార్థులకు ఎంతో ఉపయోగమన్నారు. ప్రభుత్వం వచ్చి రెండు రోజులు కాకముందే విమర్శలు మొదలు పెడుతున్నారని మండిపడ్డారు. ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ నెరవేరు స్తుందని స్పష్టం చేశారు. ఉచితాలు ప్రజల సంక్షేమం కోసమని.. దాని వల్ల సోమరి పోతులు అవ్వడం ఉండదని రేణుకాచౌదరి వెల్లడించారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. వారు చిన్నిచిన్న వ్యాపారాలు, ఉద్యోగాలు చేసుకునే వారికి కొంత వెసలుబాటు ఉంటుందని అన్నారు.

## చాపకిందనీరులా కరోనా వ్యాప్తి మరోమారు పెరుగుతులన్న కేసులు

**న్యూఢిల్లీ,డిసెంబర్11 :** మూడేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్ మరోసారి ఆందోళన కలిగిస్తోంది. కొవిడ్ కనుమరుగైపోయిందని అంతా భావిస్తున్న తరుణంలో ఒక్కసారిగా కేసుల పెరుగుదల ఉలిక్కిపడేలా చేస్తోంది. భారత్లో మరోసారి పెద్ద సంఖ్యలో కేసులు పెరుగుదల కనిపించింది. ఆదివారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా 166 కొత్త కేసులు వెలుగుచూశాయి. చాలా రోజుల తర్వాత ఈ స్థాయిలో కేసులు నమోదు కావడం ఇదే తొలిసారి కావడంతో అంతా ఆందోళనకు గురవుతున్నారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం.. భారత్లో ఆదివారం 166 కొవిడ్ కొత్త కేసులు వెలుగు చూశాయి. అందులో అత్యధికం గా కేరళలోనే నమోదు కావడం గమనార్హం. తాజా కేసులతో కలిసి దేశంలో మొత్తంగా 895 కేసులు యాక్టివ్గా ఉన్నాయి. ప్రస్తుతం చలికాలం కావడంతో ఇన్ఫ్లుయెంజా వంటి వైరస్ల కారణంగా కొవిడ్ కేసుల్లో పెరుగుదల కనిపిస్తోందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కొవిడ్ కేసుల పెరుగుదలతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. చలికాలంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తోంది. వైరస్ వ్యాప్తి ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ 4.44 కోట్ల మంది ఈ మహమ్మారి బారిన పడ్డారు. అందులో 5,33,306 మంది వైరస్తో పోరాడి ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. ఇక ఇప్పటి వరకూ కేంద్రం 220.67 కోట్ల కరోనా వైరస్ వ్యాక్సిన్ డోసులు పంపిణీ చేసింది.

## రాంచీలో భూమి కొనుగోలుతో మనీ లాండరింగ్

### జార్ఖండ్ సిఎం సోరేన్కు ఇడి మరోమారు నోటీసులు

**రాంచీ,డిసెంబర్11 :** జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్కు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ మరోసారి సమన్లు జారీచేసింది. రాంచీలో ఓ భూమి కొనుగోలు వ్యవహారంలో మనీ లాండరింగ్ జరిగిందని పీఎంఎల్ఏ చట్టం కింది కేసు నమోదుచేసింది. దీనికి సంబంధించి ప్రశ్నించేందుకు డిసెంబర్ 12న తమ ముందుకు రావాలని తాఖీదులచ్చింది. అయితే ఇదే కేసులో ఇప్పటికే ఆయనకు ఐదుసార్లు ఈడీ నోటీలిచ్చింది. ఇది ఆరోసారి కావడం విశేషం. రాంచీలోని జోనల్ ఆఫీసులో సోరెన్ను విచారించనున్నామని అధికారులు తెలిపారు. కాగా, ఈ కేసుకు సంబంధించింది గతంలో పంపిన సమన్లపై సోరెన్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. విచారించిన దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యవహారంలో హైకోర్టులోనే తేల్చుకోవాలని సూచించింది. అయితే ఈ కేసులో ఇప్పటివరకు 14 మందిని విచారణ సంస్థ అరెస్టు చేసింది. వారిలో 2011 బ్యాచుకు చెందిన ఐఏఎస్ ఆఫీసర్ ఛవీ రంజన్ కూడా ఉన్నారు. ఆయన సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డైరెక్టర్గా, రాంచీ డిప్యూటీ కమిషన్గా పనిచేశారు. అక్రమ మైనింగ్ వ్యవహారంలో సోరెన్ను గతేడాది నవంబర్లో ఈడీ ప్రశ్నించిన విషయం తెలిసిందే.

## సుప్రీం తీర్పు చారిత్రాత్మకం

### కాశ్మీర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న ప్రధాని

**న్యూఢిల్లీ,డిసెంబర్11:**ఆర్టికల్ 370 రద్దుని సమర్థిస్తూ దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన చరిత్రాత్మకమైన తీర్పుపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. 5 ఆగస్టు 2019న భారత పార్లమెంట్ తీసుకున్న నిర్ణయాన్ని సర్వోన్నత న్యాయస్థానం సమర్థించిందని పోస్ట్ చేశారు. దృఢమైన విశ్వాసం కలిగిన జమ్మూ, కాశ్మీర్, లడఖ్ ప్రజల కలలను సాకారానికి నిబద్ధతతో ఉన్నామని ప్రధాని హామీ ఇచ్చారు. జమ్మూకాశ్మీర్, లద్దాఖ్ ప్రజల ఐక్యత, పురోగమనం, దృఢవిశ్వాసం కోసం సుప్రీంకోర్టు సుస్పష్టమైన ప్రకటన చేసిందని వ్యాఖ్యానించారు. ఆర్టికల్ 370 రద్దు వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లను త్రోసిపుచ్చుతూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన కొద్దిసేపటికే 'ఎక్స్' వేదికగా ఆయన స్పందించారు. ఆర్టికల్ 370 రద్దుపై ఈ రోజు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకమైనది. ప్రగతి ఫలాలను సాధారణ ప్రజలతోపాటు సమాజంలో అత్యంత బలహీన, అట్టడుగు వర్గాలకు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఆర్టికల్ 370 కారణంగా నష్టపోయిన సమాజానికి అభివృద్ధి ఫలాలను అందజేస్తామని అన్నారు. సుప్రీంకోర్ట్ ఇచ్చిన తీర్పు కేవలం చట్టపరమైన తీర్పు కాదని, ఇదొక ఒక ఆశాకిరణంగా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఉజ్వల భవిష్యత్తుకు వాగ్దానమని, ఉమ్మడి భారతదేశాన్ని నిర్మించాలనే సమిష్టి సంకల్పానికి నిదర్శనమని ప్రధాని పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఆస్తులను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధ్వంసం చేయడం బాధాకరం

(మొదటిపేజీ తరువాయి)

కార్యాలయాల శిలాఫలకాలను తిరిగి పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయాల శిలాఫలకాల ధ్వంసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలిసి జరిగిందని అని నేను అనుకోవడం లేదు. కొత్త ప్రభుత్వం ఏర్పడి నాలుగు రోజులు మాత్రమే అవుతున్నదని.. అలాంటప్పుడు కొత్త ప్రభుత్వం పై విమర్శలు చేయడం తన ఉద్దేశం కాదు అని తెలుసు. అయితే ఈ ఘటనపై స్పందించక తప్పడం లేదు. ప్రతిపక్షంలో ఉండి ప్రజలతో కలిసి ప్రజలతో మమేకమై ముందుకు సాగుతాం

# అధికారుల ఉదాసీనతతో ఇష్టారాజ్యంగా బోర్ల తవ్వకాలు

## భూగర్భజలాలకు ప్రమాదం



**నిజామాబాద్,డిసెంబర్11 :** అధికారుల్లో నెలకొన్న ఉదాసీనత వైఖరిని కొందరు అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా వాల్టాచట్టం క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. బోరుబావుల తవ్వకం, చెట్లనరికివేత, నదులు, వాగుల నుంచి ఇసుకతీత, తాగునీటి వనరుల కలుషితం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్టపడక పోగా, వాల్టా చట్టంలోని నియమనిబంధనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. వర్షాభావంతో చాలాచోట్ల ఇష్టం వచ్చినట్లుగా బోర్ల తవ్వకం చేపడుతున్నారు. బోరుబావుల రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారం ప్రతి బావి యజమానీ 10 రూపాయలను రెవెన్యూ కార్యాయలంలో చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. బోరు తవ్వకం సమంలో సమీపంలోని మరోబోరు, బావికి కనీసం 200 మీటర్ల దూరం పాటించాలి. కొత్తగా బోరుబావి వేసుకునే రైతు అధికారులకు సమాచారం ఇవ్వడం ద్వారా శాస్త్రీయపద్ధతులను అనుసరించి జియాలాజికల్ అధికారులు సర్వే నిర్వహిస్తారు. అధికారులు సూచించిన ప్రదేశంలో బోరుబావి పడకుంటే రూ.10వేల వరకు బాధిత రైతుకు బీమా సౌకర్యం లభిస్తుంది. అయితే రైతుల్లో నెలకొన్న అవగాహన లోపంతో తమ ఇష్టానుసారంగా బోరుబావులు తవ్వించి ఆర్థికంగా నష్టపోతున్నారు. రిగ్గుల రిజిస్ట్రేషన్ బోరుబావులు తవ్వే రిగ్గుల యజమాని రూ.10వేలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. రిజిస్ట్రేషన్ లేకుండా బోరుబావులను తవుతున్న రిగ్గులను అధికారులు సీజ్చేయాల్సి ఉంటుంది. అలాంటి చర్యలేవీ లేకపోవడంతో రిగ్గుల యాజమాన్యాలు తమకు నచ్చిన ప్రదేశంలో బోరుబావి తవ్వకాలు చేపట్టి రైతుల నుంచి వేలాది రూపాయాలు వసూలు చేస్తున్నారు. పర్యావరణం, భూగర్భజలాలు, సహజవృక్ష సంపద పరిరక్షణ కోసం వాల్టా చట్టాన్ని అమల్లోకి తెచ్చారు. అమలులో పారదర్శకత కొరవడి ఉల్లంఘన చర్యలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారుల మధ్య అవగాహన లోపంతో చట్టం ఉల్లంఘనదారులపై ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు వెలువడు తున్నాయి. భవిష్యత్ అవసరాలను దృష్టి లో ఉంచుకొని ప్రభుత్వం కొన్ని నిమయనిబందనలు అందులో పొందుపరిచారు. మునిసిపల్ కార్పొరేషన్, మునిసిపాలిటీ-, గ్రామపంచాయతీల పరిధిలో చెట్లను పరిరక్షించి వాతావారణ కాలుష్యాన్ని నియంత్రించేందుకు రెవెన్యూ, అటవీ శాఖ, గ్రామపంచాయతీ అధికారులు కృషి చేయాలి. ఎవరైనా చెట్ల యజమానిచెట్లను తన అవసరాల కోసం పడ గొట్టాలనుకుంటే అధికారుల నుంచి అనుమతిపొందాలి. చెట్లను నరికివేసిన 30 రోజుల వ్యవధిలో సమీప ప్రదేశంలో రెండు మొక్కలు నాటాల్సి ఉంటుంది. సంబంధిత అధికారులకు అప్పగించిన బాధ్యతలను క్షేత్రస్థాయిలో అమలు చేయకపోవడంతో గ్రామాల్లోని సహజ అటవీ వృక్ష సంపద తగ్గుతున్నది. బొగ్గుబట్టీల వ్యాపారులు గ్రామశివారు భూముల్లోని చెట్లను నరికించి కాల్చడంతో తయారైన బొగ్గొను ఇతరప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా సమీపగ్రామాల్లో వాతావరణ కాలుష్యం పెరుగుతున్నది. నీటి కలుషితంపై నియంత్రణ భూగర్భజలాలు కలుషితం కాకుండా నియంత్రించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలి.

# జానా ఇంటికి రేవంత్ రెడ్డి

## మర్యాదపూర్వకంగా పెద్దాయనతో భేటీ



**హైదరాబాద్,డిసెంబర్11 :** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి కె జానారెడ్డి ఇంటికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనను ఆప్యాయంగా కలిశారు. రేవంత్ను జానారెడ్డి దంపతులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరడంతో ఇద్దరు గంటసేపు చర్చించారు. ఈ సందర్భంగా జానారెడ్డి మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆదేశిస్తే నల్లగొండ నుంచి ఎంపిగా పోటీ చేస్తానని వివరణ ఇచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 15 ఏళ్లు మంత్రిగా సేవలు అందించాలని, తన కుమారుడు జైవీర్ ఎంఎల్ఏగా గెలిచారని, పదవి మాత్రం అడగ లేదన్నారు. తన కుమారుడు ఇప్పుడు జూనియర్గా ఉన్నారని ఇంకా నేర్చుకుంటున్నాడని, ఇప్పుడే పదవులు అడగలేమని జానా స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అందరూ సహకరించాలని, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజాభిమానం సొంతం చేసుకోవాలని రేవంత్ రెడ్డికి జానా సూచించారు. సిఎం, మంత్రులు అందరూ కలిసి పని చేయాలని, తాను ఇప్పుడు ప్రభుత్వంలో భాగస్వామిగా లేనన్నారు. ప్రజలు ఇచ్చిన ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయాలని ఆయన స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్కు గాయం కావడం బాధాకరమైన విషయమని, ఆయనని పరామర్శించానని, కెసిఆర్ త్వరగా కోలుకోవాలని, ప్రతిపక్షనాయకుడిగా ఆయన సూచనలు తెలంగాణ ప్రభుత్వానికి చాలా అవరసమన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా జానా రెడ్డి ఇంటికి వెళ్లి కలిశారు. ప్రస్తుత రాజకీయాలపై ఇద్దరు చర్చలు జరిపినట్టు సమాచారం.సర్కారులో ఇబ్బందులను, బాధలను తెలియజేయడం శుభపరిణామమన్నారు. సీఎం రేవంత్ తనను కలిశారని.. ప్రజాభిమానం చూరగొనేలా పనిచేయాలని చెప్పానన్నారు. ప్రభుత్వంలో తన పాత్ర ఏమి ఉండదన్నారు. కానీ తన సలహాలు, సూచనలు కావాలంటే ఇస్తానన్నారు. కేసీఆర్ హాస్పిటల్లో ఉండడం చాలా బాధాకరమన్నారు. తాను వెళ్లి కలిసే ప్రయత్నం చేశాను కానీ కేసీఆర్ నిద్రలో ఉన్నారని జానారెడ్డి తెలిపారు. కేటీఆర్, హరీష్లను కలిశానన్నారు. కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. పార్లమెంట్కు పోటీ చేస్తానని గతంలో చెప్పానన్నారు. అధిష్టానం ఆదేశిస్తే ఆలోచిస్తానని తెలిపారు.

## కెసిఆర్కు టిడిపి అధినేత చంద్రబాబు పరామర్శ

- త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్ష
- కెసిఆర్ను పరామర్శించిన నటుడు ప్రకాశ్ రాజ్

**హైదరాబాద్,డిసెంబర్11 :** ఇటీవల తుంటి మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకున్న తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ను చంద్రబాబు పరామర్శించారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి చంద్రబాబు వివరాలు తెలుసుకున్నారు.టీడీపీ అధినేత చంద్రబాబు హైదరాబాద్ సోమాజిగూడలోని యశోద ఆస్పత్రికి వెళ్లారు. కేసీఆర్ను పరామర్శించిన తర్వాత చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. కేసీఆర్కు జరిగిన తుంటి మార్పిడి ఆపరేషన్ విజయవంతంగా జరిగిందని డాక్టర్లు చెప్పారని.. ఆయన కోలుకునేందుకు ఆరు వారాల సమయం పడుతుందని వివరించారని చంద్రబాబు చెప్పారు. కేసీఆర్ త్వరగా కోలుకుని.. మళ్లీ ప్రజాసేవలో పునరంకితం కావాలని ఆకాంక్షి స్తున్నట్లు చంద్రబాబు అన్నారు. కేసీఆర్ను పరామర్శించేందుకు ప్రముఖ సినీ నటుడు ప్రకాశ్ రాజ్ యశోద ఆసుపత్రికి వెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ను కలిసి పరామర్శించారు. కేసీఆర్ గారి ఆరోగ్యపరిస్థితి గురించి ఆరా తీశారు. కోలుకుంటున్న విషయం తెలుసుకున్నారు. అక్కడే ఉన్న ఎమ్మెల్సీ కవితను సైతం ప్రకాష్ రాజ్ పరామర్శించారు. మాజీ మంత్రులు గంగుల కమలాకర్, మల్లారెడ్డి, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీ లు మధుసూదన చారి, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి మోత్కుపల్లి, చల్మడ లక్ష్మి నరసింహారావు తదితరులు కూడా కేసీఆర్ ఆరోగ్యపరిస్థితి గురించి తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## నన్ను చంపేందుకు మాజీ ఎమ్మెల్యే కుట్ర

### బిజెపి ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి ఆరోపణలు

**నిజామాబాద్,డిసెంబర్11 :** ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తనను చంపేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. విదేశాల నుంచి కూడా చంపుతామని బెదిరింపు కాల్స్ వస్తున్నాయన్నారు. అక్రమ క్వారీలు, అక్రమ మొరం తవ్వకాలపై సీబీఐ ఎంక్వైరీ చేయాలనిడిమాండ్ చేశారు.ఆర్మూర్ నియోజకవర్గంలోసహజసిద్ధమైన వనరులను కాపాడుతాననిఎమ్మెల్యేపైడిరాకేశ్రెడ్డి స్పష్టం చేశారు.

## మధ్యప్రదేశ్ సిఎంగా మోహన్ యాదవ్

### బిజెపి అధిష్టానం సంచలన నిర్ణయం

శివరాజ్ సింగ్ చౌహాన్ను పక్కన పెట్టిన పార్టీ

**న్యూఢిల్లీ,డిసెంబర్11 :** బిజెపి అధిష్టానం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ఎంపికలో బీజేపీ హైకమాండ్ సంచలన నిర్ణయం తీసుకుంది. సీఎం రేసులో ఉన్న సీనియర్ నాయకులు అందరినీ పక్కన పెట్టి.. అసలు రేసులోనే లేని మోహన్ యాదవ్కు సీఎం పదవి కట్టబెట్టింది. ఈ మేరకు మధ్యప్రదేశ్ బీజేపీ శాసనసభా పక్షం సమావేశమై తమ నాయకుడిగా మోహన్ యాదవ్ను ఎన్నుకున్నది. దాంతో గత 8 రోజుల మధ్యప్రదేశ్ సీఎం ఎంపికపై నెలకొన్న సస్పెన్స్కు తెరపడింది. కాగా, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ఎంపిక కోసం అంతకుముందు బీజేపీ హైకమాండ్ హర్యానా సీఎం మనోహర్ లాల్ ఖట్టర్, తెలంగాణకు చెందిన బీజేపీ జాతీయ నాయకుడు డాక్టర్ కే లక్ష్మణ్, ఆశా లక్రాలతో కేంద్ర పరిశీలకులుగా నియమించింది. ఈ పరిశీల సమక్షంలోనే కొత్తగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యేలు తమ నాయకుడిగా మోహన్ యాదవ్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇక ఉప ముఖ్యమంత్రులుగా జగదీష్ దేవ్డా, రాజేశ్ శుక్లాలుఎన్నికయ్యారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్గానరేంద్రసింగ్తోమర్నుఎంపిక చేశారు.

# తెలంగాణలో వ్యవసాయ ఉత్పత్తులు పెరగాలి

### లోపాలను సరిదిద్దుకుని ముందుకు సాగాలి

### అధికారులకు మంత్రి తుమ్మల సూచన



**హైదరాబాద్,డిసెంబర్11 :** తెలంగాణలో వ్యవసాయ ఉత్పత్తులు పెంచేలా కృషి చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. వ్యవస్థలో, శాఖాపరంగా ఉన్న లోపాలను సవరించుకొని రైతులకు సంక్షేమానికి అధికారగణం పాటుపడాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని అధిక పంట దిగుబడిని సాధించడమే కాకుండా, ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం విశేషంగా కృషి చేయాలన్నారు. తద్వారా రైతులకు మంచి మద్దతు ధర లభించేలా మార్కెటింగ్ శాఖా అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. అన్ని రకాల పంటలకు తెలంగాణ నేల అనుకూలంగా ఉంటుంది. బహుశా దేశంలో ఏ రాష్ట్రానికి ఈ ప్రత్యేకత లేదని, సీజన్ల వారిగా ముందుగానే శాఖల వారీగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని, అందుకు తగ్గట్టుగా రైతులను వ్యవసాయానికి సమాయత్తం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరవాత సచివాలయంలోని వ్యవసాయ శాఖ సెక్రటరీ ఛాంబర్లో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. మంత్రికి సెక్రటరీ రఘునందన్ రావు, హెచ్ఓడీ, ఇతర అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి ఉత్పత్తి పెంచి వ్యవసాయశాఖకు మంచి పేరు తేవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తరకం పంటలను రైతులకు పరిచయం చేయాలి. మామిడి, జామ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసి ఆ పంటల సాగుకు సహాయపడాలి. పాం ఆయిల్ పంట సాగు చేసే రైతులు మంచి దిగుబడి సాధిస్తున్నారు. వాళ్లకు మంచి గిట్టుబాటు ధర లభిస్తున్నది. ఆ సాగును మరింత ప్రోత్సహించాలని, అందులో అంతర పంటగా పుచ్చకాయలుపండించే విధంగా ప్రోత్సహించాలని సూచించారు.

## భారత్‌లో కాశ్మీర్ విలీనానికి మెలిక

**(మొదటిపేజీ తరువాయి)**

అమలు చేయడానికి వీలుపడకపోవడంతో దీనిని చాలా మంది వ్యతిరేకించారు. దేశంలోని పౌరులందరికీ ఒకే విధమైన హక్కులు ఉండాలనే వాదనలు బలపడ్డాయి. దీని కోసం ఆర్టికల్ 370ని రద్దు చేయాలనే డిమాండ్లు తెరపైకి వచ్చాయి. దీంతో 2019 ఆగష్టు 5న కేంద్రంలోని నరేంద్ర ప్రభుత్వం జమ్ము కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 370, ఆర్టికల్ 35ఏ ను రద్దు చేసింది. అలాగే జమ్ము కశ్మీర్‌ను రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించారు. అవి ఒకటి జమ్ము కశ్మీర్ కాగా, మరొకటి లఢఖ్. ఇది 2019 అక్టోబర్ 31 నుంచి అమల్లోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై జమ్ము కశ్మీర్‌లోని స్థానికులతోపాటు రాజకీయ నాయకులు, విశ్లేషకుల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కొంతమంది స్వాగతించగా.. మరికొందరు వ్యతిరేకించారు. ఈ క్రమంలోనే పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై సుప్రీం కోర్టులో మొత్తం 23 పిటిషన్లు దాఖలయ్యాయి. దీంతో ఈ పటిషన్లపై ఈ ఏడాది ఆగష్టు 2న అత్యున్నత న్యాయస్థానం విచారణ ప్రారంభించింది. 16 రోజులపాటు విచారణ జరిపిన ధర్మాసనం సెప్టెంబర్ 5న తీర్పును రిజర్వ్‌లో ఉంచింది. ఆ తీర్పునే దేశ అత్యున్నత న్యాయస్థానం సోమవారం ప్రకటించింది.

## 370 ఆర్టికల్ రద్దు సమర్థనీయమే

**(మొదటిపేజీ తరువాయి)**

అన్ని అంశాలూ కశ్మీర్‌కు వర్తిస్తాయని, మిగిలిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో జమ్మూకశ్మీర్ సమానమే అని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. ఆర్టికల్ 370 రద్దు వెనుక ఎటువంటి దురుద్దేశం కనిపించడం లేదని ఈ సందర్భంగా ధర్మా సనం వ్యాఖ్యానించింది. ఈ మేరకు కేంద్రం నిర్ణయానికి అనుకూలంగా తీర్పు వెలువరించింది. జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 ని 2019 ఆగస్టు 5న కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన విషయం తెలిసిందే. అనంతరం జమ్మూ- కశ్మీర్ ను రెండు కేంద్రపాలిత (జమ్మూ-కశ్మీర్, లడఖ్) ప్రాంతాలుగా ప్రకటించింది. సుప్రీంకోర్టు తీర్పులోని ముఖ్యమైన అంశాలు ఇలావున్నాయి. భారత యూనియన్‌లో చేరిన ప్పుడు జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక సార్వభౌమత్వం లేదని సీజేఐ వ్యాఖ్యానించారు. భారత రాజ్యాంగంలోని ప్రతి నిబంధనను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమ్మతి అవసరం లేదని కూడా సీజేఐ పేర్కొన్నారు. ఆర్టికల్ 370 తాత్కాలిక నిబంధన. రాష్ట్రంలో యుద్ధ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తాత్కాలికంగా ఏర్పా టు చేశారు. జమ్మూకాశ్మీర్ కూడా అన్ని రాష్ట్రాల లాంటిదే. ఇతర రాష్ట్రాలకు విభిన్నంగా అంతర్గత సార్వభౌమాధికారం లేదు. ఈ మేరకు రాజ్యాంగంలో కూడా ప్రస్తావన లేదు. లద్దాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా పునర్వ్యవస్థీకరించడం సమర్థనీయం అనిఅన్నారు. ఒక రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చవచ్చా.. లేదా అనే ప్రశ్నకు స్పష్టమైన సమాధానం లేదని సీజేఐ అభిప్రాయపడ్డారు. ఆర్టికల్ 370 ముఖ్య ఉద్దేశ్యం జమ్మూ కాశ్మీర్‌ను నెమ్మదిగా దేశంలోని ఇతర రాష్ట్రాలతో సమానంగా తీసుకురావడమేనని జస్టిస్ కౌల్ పేర్కొన్నారు. డొంక దారిలో నిబంధనల సవరణ సరికాదు. ఒక విధానాన్ని సూచించినప్పుడు దానిని తప్పకుండా అనుసరించాలి. ఆర్టికల్ 367 ఉపయోగించి ఆర్టికల్ 370 సవరణ ప్రక్రియ చేపట్టడంపై జస్టిస్ కౌల్ స్పష్టత ఇచ్చారు. ప్రభుత్వం 'నిష్పాక్షిక నిజం, సయోధ్య కమిటీని ఏర్పాటు చేయాలి. ఈ అంశంతో ముడిపడి ఉన్న సున్నితమైన అంశా లను పరిగణలోకి తీసుకోవా లని జస్టిస్ కౌల్ సిఫార్సు చేశారు. ఇదిలావుండగా తీర్పు నేపథ్యంలో కశ్మీర్ అంతటా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. తీర్పును రాజకీయం చేయవద్దంటూ బీజేపీ కోరింది. శాంతిభద్రతలకు విఘాతం కలిగించబోమని నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా తెలిపారు. ఆర్టికల్ 370 రద్దును వ్యతిరేకిస్తూ కూటమిగా జమ్ము-కశ్మీర్ పార్టీలు ఏర్పడ్డా యి. గుప్కార్ అలయన్స్ పేరుతో సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. పిటిషన్లపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరిపింది. ఈ ఏడాది ఆగస్ట్ 2 నుంచి ధర్మాసనం సుదీర్ఘంగా విచారణ జరిపింది. మొత్తంగా ఆర్టికల్ 370ను రద్దు చేసే అధికారం రాష్ట్రపతికి ఉందని ధర్మాసనం పేర్కొంది. హక్కుల విషయంలో జమ్ముకశ్మీర్ కు ప్రత్యేకత ఏమీ లేదు. మిగిలిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో అది సమానమే. ఆర్టికల్1, ఆర్టికల్ 370 ప్రకారం భారత్ లో జమ్మూకశ్మీర్ అంతర్భాగమే. కేంద్రం తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని సవాల్ చేయడం సరికాదు. 370 ఆర్టికల్ రద్దు అంశంపై ఇప్పటికే 3 తీర్పులు ఉన్నాయి. గత తీర్పులను పిటిషనర్లు సవాల్ చేయలేదని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా జమ్ముకశ్మీర్ నుంచి లద్దాఖ్ ను విభజించి దాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించడాన్ని సైతం సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. ప్రస్తుతం, జమ్మూకశ్మీర్ లో రాష్ట్ర హోదాను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని కేంద్రాన్ని ఆదేశించింది. 2024, సెప్టెంబర్ 30లోగా జమ్మూకశ్మీర్ లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కేంద్ర ఎన్నికల సంఘానికి సూచించింది. జమ్మూకశ్మీర్ కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370ను కేంద్ర ప్రభుత్వం 2019 ఆగస్ట్ 5న పూర్తిగా రద్దు చేసింది. ఆ రాష్ట్రాన్ని 2 కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ జమ్మూకశ్మీర్ కు చెందిన పలు పార్టీలు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. వీటిపై సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ ఏడాది ఆగస్ట్ 2 నుంచి సుదీర్ఘంగా విచారించింది. సెప్టెంబర్ 5న తీర్పును రిజర్వ్ చేసి సోమవారం తాజాగా తీర్పు వెలువరించింది.కీలకతీర్పువెలువడినేపథ్యంలోఅధికార యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా చర్యలను చేపట్టింది. గత రెండు వారాలుగా కశ్మీర్ లోయలోని 10 జిల్లాల్లో పోలీసులు భారీగా మోహరించారు. ఇప్పటికే కొందరు నాయకులను అదుపులోకి తీసుకోగా, మరికొందరిని గృహ నిర్బంధంలో ఉంచారు. ప్రజలను రెచ్చగొట్టే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## మేడిగడ్డలో తప్పుచేసిన వారికి శిక్ష తప్పదు

**(మొదటిపేజీ తరువాయి)**

కాళేశ్వరం, మేడిగడ్డపై ఉత్తమ్ ప్రత్యేకంగా వివరాలు అడిగారు. త్వరలో మేడిగడ్డ బ్యారేజ్‌ని పరిశీలించడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ... మేడిగడ్డ విషయంలో విచారణ జరగాలి. నీటి పారుదల శాఖలో పనులు అత్యంత పారదర్శకంగా ఉండాలి. ప్రజల డబ్బులతో మనం ప్రాజెక్టులను కడుతున్నాం. మనం పూర్తిగా బాధ్యతాయుతంగా, జవాబు దారి తనంతో పని చేయాలి.తెలంగాణలో నీటి పారుదల రంగానికి చాలా ప్రాధాన్యత ఉంది. అది గుర్తు పెట్టుకొని మనం పని చేయాలి. ప్రజల్లో నీటి పారుదల రంగంపై ఉన్న అపోహలు తొలగిపోయేలా పని చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.ఇరిగేషన్ శాఖ హైదరాబాద్‌లోని జలసౌధ కార్యాలయంలో ఉన్న ఇరిగేషన్ శాఖకు సంబంధించిన ఛాంబర్‌కి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెళ్లారు. పూర్ణ కుంభంతో వేదపండితులు మంత్రి ఉత్తమ్‌కి స్వాగతం పలికారు. అలాగే ఇరిగేషన్ శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఇరిగేషన్ శాఖపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖకు సంబంధించిన పలు కీలక అంశాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చర్చించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతానికి యధావిధిగా రైతుబంధు

## తోణమే నిధుల విడుదలకు సిఎం ఆదేశాలు

**పాతపద్ధతిలోనే నిధుల చెల్లింపునకు చర్యలు**

**సిఎం రేవంత్ ఆదేశాలతో కదిలిన అధికారులు**



**హైదరాబాద్,డిసెంబర్11 :** తెలంగాణ ప్రభుత్వం రైతులకు శుభవార్త అందించింది. రైతులకు పెట్టుబడి సాయం అందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. వెంటనే చెల్లింపులు ప్రారంభించాలని సూచించారు. ఇప్పటికే ట్రెజరీలో ఉన్న నిధులను విడుదల చేయాలని సీఎం స్పష్టం చేశారు. గతంలో మాదిరిగా రైతులకు ఈ చెల్లింపులు చేయాలని అధికారులను కోరారు. అయితే కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన రైతు భరోసా పథకానికి ఇంకా విధి విధానాలు ఖరారు కాకపోవడంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతానికి గతంలో ఉన్న రైతుబంధు పథకం లబ్దిదారులకు పెట్టుబడి సాయం అందించాలని నిర్ణయించారు. సమీక్ష సందర్భంగా రైతుబంధు చెల్లింపులపై వివరాలను ఆరా తీసారు. కాగా తెలంగాణ ఎన్నికలకు ముందే రైతుబంధు సాయం రైతులకు అందాల్సి ఉంది. కానీ అప్పటికే ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో రైతుబంధు పథకం అమలును ఈసీ నిలిపివేసింది. తర్వాత అనుమతి ఇచ్చినప్పటికీ బీఆర్ఎస్ నేతలు ఎన్నికల కోడ్ ఉల్లంఘించి చేసిన కామెంట్ల కారణంగా ఈసీ రైతుబంధును నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు సాయం అందిస్తామని రేవంత్‌రెడ్డి మాట ఇవ్వడంతో తాజాగా ఆయన ఆదేశాలు జారీ చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.సిఎం ఆదేశాలతో ఇక రైతులకు పంట పెట్టుబడి సాయం చెల్లింపులు ప్రారంభం కానున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఏటా రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.10వేలు అందించిన సంగతి తెలిసిందే. రెండు విడుతల్లో ఆర్థిక సాయాన్ని అందిస్తుండగా.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో రబీ సీజన్‌కు ప్రభుత్వం రైతుల ఖాతాల్లో సాయాన్ని జమ చేయలేకపోయింది. ట్రెజరీలో జమ చేసిన నిధులను ఇప్పుడు విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# వరుస సమీక్షలతో సిఎం రేవంత్

- వరుస సమీక్షలతో సిఎం రేవంత్ బిజీ
- ఉద్యోగ ఖాళీలు...భర్తీలపై ఆరా
- పూర్తి వివరాలతో రావాలని టీఎస్పీఎస్సీకి ఆదేశాలు
- రైతుబంధు చెల్లింపులపై అధికారులతో సమక్ష



**హైదరాబాద్,డిసెంబర్11 :** వరుస సమీక్షలతో సచివాలయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. ప్రధానంగా ఆయన సోమవారం వ్యవసాయం,నిరుద్యోగ రంగాలపై దృష్టి సారించారు. ఉద్యోగాల భర్తీపై సీఎం రేవంత్ సమీక్షించారు. పూర్తి వివరాలతో రావాలని టీఎస్పీఎస్సీ అధికారులను సీఎం ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు టీఎస్పీఎస్సీ భర్తీ చేసిన ఉద్యోగాల వివరాలు, నోటిఫికేషన్ల వివరాలతో రావాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒకటొకటిగా నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారు. తాజాగా ఉద్యోగాల భర్తీపై దృష్టి పెట్టారు. తాము అధికారంలోకి రాగానే ఖాళీల భర్తీ చేపడతామని మేనిఫెస్టోలో ప్రకటించడమే కాకుండా, ఏయే రోజున ఏయే నోటిఫికేషన్లు విడుదల అవుతాయో వివరంగా పేర్కొన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీలు ఎన్ని ఉన్నాయో తెలపాలని టిఎస్ పిఎస్ సి చైర్మన్ జనార్ధనరెడ్డిని సిఎం ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటినుంచి ఇప్పటివరకూ ఎన్ని ఖాళీలు భర్తీ అయ్యాయో కూడా తెలపాలన్నారు. ఉద్యోగాల భర్తీపై రెండు రోజుల్లో సమీక్ష నిర్వహిస్తామనీ, దీనికి పూర్తి వివరాలతో హాజరు కావాలని ఆయన టీఎస్ పిఎస్ సి చైర్మన్ ను ఆదేశించారు. రైతు భరోసా పథకంపై కూడా సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యవసాయ శాఖ అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అధికారులు హాజరయ్యారు. సచివాలయంలో మత్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం అధికారులతో.. ఎక్సైజ్ శాఖ అధికారులతో సీఎం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు , ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు. రైతు భరోసాపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. సంబంధిత అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా పథకంపై చర్చించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు తుమ్మల, శ్రీధర్ బాబు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ఖాతాల్లో ఏడాదికి ఎకరానికి రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, వరి పంటకు రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నిధుల విడుదలపై సీఎం రేవంత్ రెడ్డి సీమీక్షించారు. అయితే, ప్రభుత్వ ఖజానాలో మాత్రం నిధులు లేనట్లు తెలుస్తోంది. డిసెంబర్ చివరి వారంలో యాసంగికి రైతులు సిద్ధమవుతున్న తరుణంలో ఎలాగైన నిధులు సర్దుబాటు చేయాలని సీఎం రేవంత్ భావిస్తున్నట్లు సమాచారం

# కాంగ్రెస్ ఎంపి ధీరజ్ సాహూ కేసు

**350కోట్లకు పైగా పట్టుబడ్డ నగదు**

**ఎస్‌బిఐలో జమ చేయనున్న అధికారులు**

**న్యూఢిల్లీ,డిసెంబర్11 :** కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ ప్రసాద్ సాహూ , ఆయన బంధువులకు చెందిన మద్యం వ్యాపార సంస్థలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు గత కొన్ని రోజులుగా దాడులు నిర్వహిస్తున్న క్రమంలో ఈ దాడుల్లో లెక్కల్లో చూపని కట్టలు కట్టలు నగదు బయటపడుతోంది. ఇప్పటి వరకూ సుమారు రూ.350 కోట్లకు పైనే స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. మొత్తం పట్టుబడ్డ నగదు 351 కోట్ల రూపాయలని అధికారులు ప్రకటించారు. ఐటీయే కాదు, ఏ ఇతర దర్యాప్తు సంస్థలు కూడా ఏకదాడిలో ఇంత పెద్దమొత్తంలో అక్రమ సొమ్మును స్వాధీనం చేసుకోవడం దేశంలో ఇదే ప్రథమమని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఆయా సంస్థల్లో దాడులు కొనసాగుతున్నాయని చెప్పారు. మరోవైపు పట్టుబడిన మొత్తం ధనాన్ని అధికారులు ఒకే బ్యాంక్‌లో డిపాజిట్ చేయనున్నారు. దాడుల్లో ఇప్పటి వరకూ పట్టుబడిన ఈ మొత్తం సొమ్మును బలంగీర్‌లోని ఎస్‌బీఐ ప్రధాన శాఖలో డిపాజిట్ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ భగత్ బెహరా మాట్లాడుతూ.. తమకు మొత్తం 176 బ్యాగులు అందినట్లు చెప్పారు. ఇప్పటివరకూ 140 బ్యాగుల్లోని మొత్తాన్ని లెక్కించినట్లు చెప్పారు. మిగిలిన బ్యాగుల్లోని నగదును నేడు లెక్కించనున్నట్లు వివరించారు. మొత్తం మూడు బ్యాంకులకు సంబంధించిన అధికారులు ఈ కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొంటున్నారని చెప్పారు. సుమారు 40 లెక్కింపు యంత్రాలను తీసుకొచ్చినట్లు తెలిపారు. అందులో 25 మెషీన్లను వినియోగిస్తున్నామని.. మరో 15 బ్యాకప్‌గా ఉంచినట్లు ఆయన వివరించారు. గతంలో 2019లో కాన్పూర్ కేంద్రంగా ఉన్న ఒక వ్యాపార సంస్థపై జీఎస్టీ ఇంటెలిజెన్స్ అధికారులు దాడి చేసి 257 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటివరకు దేశంలో అదే పెద్ద మొత్తం. అలాగే తమిళనాడులో ఒక నిర్మాణ సంస్థపై ఐటీ అధికారులు 2018లో దాడి చేసి రూ.153 కోట్లను పట్టుకున్నారు. ఈ రికార్డులన్నీ ఒడిశా ఐటీ దాడితో తుడిచిపెట్టుకుపోయాయి.కాగా ఈ నెల 6న ప్రారంభమైన ఐటీ దాడులు ప్రధానంగా బల్దేయో సాహు ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్‌కు అనుబంధంగా ఉన్న బౌద్ధ్ డిస్టిలరీ ప్రైవేట్ లిమిటెడ్ (బీడీపీఎల్)పై కొనసాగాయి. కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ ప్రసాద్ సాహూకు చెందిన రాంచి, ఇతర ప్రదేశాల్లోని సంస్థలపై కూడా దాడులు జరిగాయి. అయితే వాటి నుంచి ఎంత నగదు, ఏంఏం పత్రాలు స్వాధీనం చేసుకున్నారన్న వివరాలను మాత్రం ఐటీ అధికారులు ఇంకా వెల్లడించలేదు.

## తెలంగాణ రోడ్లకు ప్రాధాన్యం ఇవ్వండి

**గడ్కరీని కోరిన మంత్రి కోమటిరెడ్డి**



**న్యూఢిల్లీ,డిసెంబర్11 :** తెలంగాణ రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి సాయం అందించాలని కేంద్రాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. ప్రధానంగా విజయవాడ రహదారి విస్తరణకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. హైదరాబాద్ - విజయవాడ రహదారిని ఆరు లైన్లకు విస్తరించే చర్యలు చేపట్టాలని నితిన్ గడ్కరీని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. ఈ మేరకు కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర అధికారులు కలిశారు. రోడ్లకు సంబంధించిన ప్రతిపాదనలను అందచేశారు. ఇదిలావుంటే ఎంపీ పదవికి తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాజీనామా చేశారు. హైదరాబాద్ నుంచి ఢిల్లీకి చేరుకున్నాక వెంటనే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాని కలిసి రాజీనామా పత్రాన్ని సమర్పించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందడం ఆ తర్వాత మంత్రిగా పదవి చేపట్టడంతో కోమటిరెడ్డి ఎంపీ పదవీకి రాజీనామా చేశారు. సోమవారం సాయంత్రం ఆయన ఓంబిర్లాను కలసి తన రాజీనామా సమర్పించారు. దీనికి ఆయన ఆమోదం తెలిపారు.

# ప్రభుత్వం అందరికీ న్యాయం చేస్తుంది

**ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**


**ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరించిన మంత్రి**



హైదరాబాద్,డిసెంబర్11 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు మేరకు ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించుటకు మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో సోమవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు విజ్ఞాపన పత్రాలతో ప్రజలు భారీగా తరలివచ్చారు. ప్రజాదర్బార్‌కు వచ్చిన ప్రజల సమస్యలను తెలుసుకుని వారి నుంచి రాష్ట్ర ఐ టి , పరిశ్రమలు ,శాసన సభ వ్యవహారాలశాఖ మంత్రి డి శ్రీధర్ బాబు వినతులను స్వీకరించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం పరిషరిస్తుందని తెలిపారు. పెద్దలు, వివిధ వర్గాలతో నెల రోజుల పాటు ప్రజా సమస్యలను కూలంకషంగా చర్చించి మానిఫెస్టో రూపొందించినట్లు తెలిపారు. పారదర్శకంగా, జవాబుదారీతనంతో తమ ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. దరఖాస్తుదారులు తమ విజ్ఞాపనపత్రంలో సమస్యతో పాటు అడ్రస్, ఫోన్ నంబర్ రాయాలని సూచించారు. తద్వారా దరఖాస్తుదారుల సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి , పరిష్కరించుటకు వీలవుతుందని తెలిపారు. ఈ నెల 17 న నిర్వహించనున్న ఈూ ఉ।నిఇనీ ౦ఇ పరీక్షను వాయిదా వేయాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు. అదే రోజు రెండు, మూడు పరీక్షలు వున్నట్లు అభ్యర్థులు వివరించారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి దృష్టికితీసుకు వెళ్లనున్నట్లు తెలిపారు .తమకు ఇచ్చే గౌరవ వేతనాన్ని ప్రతి నెలా రెగ్యులర్ గా ఇవ్వాలని మధ్యాహ్న భోజన వంట కార్మికులు విజ్ఞాపన పత్రం అందజేశారు. అన్ని సమస్యలను పరిష్కరించటానికి ప్రభుత్వం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజ్ఞాపనదారుల సౌకర్యార్థం ప్రజాదర్బార్ నిర్వహణకు ప్రభుత్వం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ప్రజాదర్బార్ నిర్వహణను జి హెచ్ ఎం సి కమిషనర్ రోనాల్డ్ రాస్ సమన్వయం చేశారు. ఆయుష్ విభాగం డైరెక్టర్ హరిచందన, సీనియర్ ఐ ఏ ఎస్ అధికారి ముషారఫ్ అలీ, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిసెట్టి, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ వెంకటేష్ దోత్రి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మంత్రుల కార్యాలయాల్లో ఫైళ్లు,ఫర్నీచర్ మాయం

**దర్యాప్తు ముమ్మరం చేసినట్లు డిసిపి వెల్లడి**



**హైదరాబాద్,డిసెంబర్11:** తెలంగాణ రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రుల కార్యాలయాల్లో ఫైళ్ల మాయంపై విచారణ వేగవంతం చేశామని సెంట్రల్ జోన్ డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం నాడు డీసీపీ మాట్లాడుతూ.. ఈ కేసులో డైరక్టర్‌ను విచారణ చేయాల్సి ఉంది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైల్లు, ఫర్నిచర్ మిస్సింగ్ పై దర్యాప్తు చేస్తున్నాం. పశు సంవర్థక శాఖ కార్యాలయం లో ఫైల్స్ మిస్సింగ్ చేసినట్లు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్డీ కళ్యాణ్‌పై ఆరోపణలు ఉన్నాయి. కళ్యాణ్‌తో పాటు డైరెక్టర్‌ను విచారణ చేసి, స్టేట్‌మెంట్ రికార్డ్ చేస్తాం. మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కార్యాల యాల్లో ఫర్నిచర్ మిస్సింగ్‌పై కూడా కేసు నమోదు చేశాం. అలాగే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కార్యాలయంలో బీర్వాలు మిస్సింగ్‌పై కూడా కేసు నమోదు చేశాం. విద్యా శాఖలో జరిగిన సంఘటన పై దర్యాప్తు జరు గుతుంది. మాజీ మంత్రుల ప్రమేయం ఉంటే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం. విచారణలో ఎవరి ప్రమేయం ఉన్న చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని డీసీపీ శ్రీనివాస్ హెచ్చరించారు.

# విశాఖలో టైకూన్ జంక్షన్ మూసివేత

- నిరసనగా జనసేన నేతల ఆందోళన
- నాదెండ్ల మనోహర్ తదితరుల అరెస్ట్
- జనసేన నేతలను వెంటనే విడుదల చేయాలన్న పవన్
- అరెస్టులను ఖండించిన టిడిపి నేత లోకేశ్

విశాఖపట్నం,డిసెంబర్11(ఆర్ఎన్ఎ): విశాఖలో ఆందోళన చేస్తున్న జనసేన నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. జనసేన నేతలు నాదెండ్ల మనోహర్, పంచకర్ల రమేష్ బాబు, కోన తాతారావు సహా పలువురు జనసేన నేతలు నోవోటల్ హోటల్ వద్ద బైఠాయించి ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా జనసేన నేతలు నినాదాలు చేశారు. హలో ఏపీ... బై బై వైసీపీ అంటూ నోవాటల్ వద్ద నినాదాలు హోరెత్తాయి. దీంతో పోలీసులు వారిని అడ్డుకుని అరెస్ట్ చేశారు. విశాఖలో టైకూన్ జంక్షన్ వద్ద మూసేసిన రోడ్డును తెరవాలంటూ నాదెండ్ల నేతృత్వంలో జనసేన కార్యకర్తలు ఆందోళనకు దిగారు. దాంతో పోలీసులు నాదెండ్లతోసహా మిగిలినవారిని కూడా అరెస్టు చేశారు.విశాఖపట్నంలో టైకూన్ జంక్షన్ ను మూసి వేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుంటే నిరసన తెలిపి, ఆ కూడలిని తెరవాలని కోరినందుకు జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ని అరెస్టు చేయడం అప్రజాస్వామికమని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. జనసేన నేతల అరెస్ట్‌పై అధినేత పవన్ కళ్యాణ్ స్పందించారు. ప్రజా సమస్యలపై పోరాడిన జనసేన నేతలను అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌తో పాటు మిగిలిన నేతలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, పోలీసుల తీరును ఖండిస్తున్నామన్నారు. జనసేన నేతలను విడుదల చేయకపోతే తానే విశాఖ వచ్చి ప్రజా సమస్యల పై పోరాడతానని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ప్రజలకున్న సమస్యలను తీర్చాల్సిన మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, పోలీసులు అధికారులు ఇందుకు భిన్నంగా స్థానిక ఎంపీ కోసం జంక్షన్ మూసివేయడం ఏమిటని ప్రశ్నించారు. ఆయన రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుకి వాస్తు దోషం ఉందని రోడ్డు మూసి వేయడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాలను ప్రజా గొంతుకగా జనసేన వినిపిస్తోందని.. అందులో భాగంగా ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలపాలనిమనోహర్ ఆధ్వర్యంలో పార్టీ నేతలు, వీర మహిళలు సన్నద్ధమైతే పోలీసులు ప్రవర్తించిన తీరు దారుణంగా ఉందన్నారు. మనోహర్ ని, ఇతర నేతలను తక్షణమే విడుదల చేయాలి. ఇదే ధోరణిలో వైసీపీ ప్రభుత్వం వ్యవహరిస్తే విశాఖపట్నం బయలుదేరి వస్తాను. ప్రజల తరఫున పోరాడతానని పవన్ కల్యాణ్ హెచ్చరించారు.

వైఎస్ఆర్ సీపీకి చెందిన ఒక ఎంపీ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుకు వాస్తు దోషం ఉందన్న కారణంతోనే రోడ్డును మూసేశారని ఆయన ఆరోపించారు. దీనిపై పోరాడితే అరెస్టు చేయడం అన్యాయమన్నారు. విశాఖలో జనసేన నేతల అరెస్ట్‌పై టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పందించారు. ప్రజా సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలుపుతున్న జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, జనసేన నేతల అక్రమ అరెస్టుని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ప్రతిపక్షాలకు నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా చేసిన నియంత పాలనకు చరమగీతం పాడుదామని లోకేష్ పిలుపునిచ్చారు.

# 370 రద్దుపై సుప్రీం తీర్పుతో బలం

కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దును సుప్రీం సమర్థించడం ఓ చారిత్రాత్మక తీర్పుగా గుర్తించాలి. పార్లమెంట్ నిర్ణయాన్ని వ్యతిరేకించలేదమని, ఇది దేశ ప్రయోజనాలకు సంబంధించిన వ్యవహారంగా సుప్రీం భావించింది. సుప్రీం చీఫ్ జస్టిస్ వైవి చంద్రచూడ్ నేతృత్వంతోని ధర్మాసనం ఈ మేరకు తీర్పును వెలువరించింది. ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370ని కేంద్రం రద్దు చేయడంపై జోక్యం చేసుకోలేమని తెలిపింది. సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఆర్టికల్ 370 రద్దుపై పార్లమెంట్ నిర్ణయాన్ని కొట్టి పారేయలేమని జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు. ఇది రాజ్యాంగబద్ధ నిర్ణయమేనని ప్రకటించింది. ఈ క్రమంలో దీనిపై కేసులు వేసినవారు, అధికారంలోకి వస్తే మళ్లీ 370 ఆర్టికల్ తెస్తామన్న వాళ్లు కళ్లు తెరవాలి. దేశంలో ఓ ప్రాంతాన్ని వేరుగా చూపడం ద్వారా ఇన్నాళ్లూ ముఫ్తీలు, అబ్దుల్లాలు కాశ్మీర్ సంపదను దోచుకున్నారు. లక్షలమంది హిందువులను ఊచకోత కోసినా కిమ్మనకుండా ఉన్నారు. హిందువులను మతమార్పిళ్లతో హింసించారు. ఉగ్రవాదులను ప్రోత్సహించారు. చరిత్రను మరచిన నేతల కారణంగా కాశ్మీర్ రావణకాష్టంగా రగిలింది. ప్రత్యేక ముసుగులో జరగరాని అకృత్యాలన్నీ జరిగాయి. ఈ క్రమంలో అక్కడ ఆర్టికల్ 370ని ఎత్ఇవేస్తూ...పార్లమెంట్ నిర్ణయం తీసుకుంది. దీనిని వ్యతిరేకిస్తూ సుప్రీంలో కేసులు వేసారు. తాజాగా సుప్రీం దర్మాసనం తీర్పుతో కాశ్మీర్ నేతలు కళ్లు తెరవాలి. ఇకపోతే ఆక్రమిత కాశ్మీర్ విషయంలో నెహ్రూతో పాటు ఆ తరవాత వచ్చిన ప్రభుత్వాలన్న తప్పులమీద తప్పులు చేశాయి. పాక్‌తో యుద్ద సమయంలో ఆక్రమిత కాశ్మీర్ అంశాన్ని ప్రాస్తావించి ఉంటే పరిస్థితి మరోటా ఉండేది. ఇటీవలే పార్లమెంటులో హోంమంత్రి అమిత్ షా ఆక్రమిత కాశ్మీర్‌పై కీలక ప్రకటన చేశారు. అది ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని అన్నారు. ఇప్పటికే ఆలస్యం జరిగిందన్నారు. ఇకదీనిపై చర్యలకు పూనుకోవాల్సి ఉంది. మరోవైపు ఆర్టికల్ 370 ఎత్తేశాక కాశ్మీర్‌లో పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. ఈ క్రమంలో కాశ్మీర్ విషయంలో ఇక తేలాల్సింది పాక్ ఆక్రమిత కాశ్మీర్ సమస్య మాత్రమే. దీనిని అంతర్జాతయ సమస్యను చేయడం ద్వారా పాక్ పీచమణచాలి. కాశ్మీర్‌పై నానాయాగీ చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటూ భారత్‌ను చికాకు పెట్టే పాక్ కుతంత్రాలకు దీటుగా జవాబివ్వాలి. పాక్ ఆక్రమిత కాశ్మీరీలు కూడా అక్కడ అణచివేతకు పోరాడుతున్నారు. తమను భారత్ కాశ్మీర్‌లో కలపాలని ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నారు. 370 ఆర్టికల్ రద్దు తరవాత పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రజలు స్వచ్ఛందగా అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగాగళం విప్పారు. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే కాశ్మీర్‌లో ప్రశాంత పరిస్థితులకు కృషి చేస్తూనే ఆక్రమిత కాశ్మీర్ స్వాధీనానికి అడుగులు వేయాలి. అలాగే దేశం యావత్తూ కేంద్రం తీసుకుంటున్న చర్యలు స్వాగతించాలి. నిజానికి తమ అజెండా ఇక పాక్ ఆక్రమిత కాశ్మీర్ అని అమిత్ షా చెప్పడం ద్వారా సమస్యపై పాక్‌కు సవాల్ విసిరారు. ఇంతకాలం కాశ్మీర్ సమస్యను అడ్డుగా పెట్టి అరాచకం చేస్తున్న పాక్‌కు కనువిప్పు కావాలి. అలాగే ఇక్కడి ఉప్పు తింటూ పాక్ పాడుతున్న ముఫ్తీలు, అబ్దుల్లాలను రాజకీయంగా ఏకాకి చేయాలి. దేశంలో వారికి స్థానం లేకుండా చేయాలి. ఉగ్రవాదాన్ని ఎగదోయడాన్ని ఆపనంతకాలం పాకిస్థాన్‌తో చర్చలు అసాధ్యమని భారత్ పదేపదే స్పష్టం చేస్తూనే...పాక్ కుతంత్రాలను ప్రపంచానికి తెలియచేస్తున్నారు. ఒకవేళ పాక్‌తో చర్చలు జరపాల్సి వస్తే అవి పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)పైనే ఉంటాయని గతంలోనే కేంద్రరోణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా స్పష్టం చేశారు. ఇది కాక మరో అంశంపై సంప్రదింపులు ఉండబోవని కుండ బద్దలుకొట్టారు. ఉగ్రవాదం ద్వారా భారత్‌ను అస్థిరపరిచి విచ్ఛిన్నం చేయాలని పాక్ పన్నిన కుట్రలను ఇక ఎంతమాత్రం సహించరాదు. 370 రద్దు తర్వాత ఇప్పుడు ప్రజలు తమ జీవితకాలంలోనే పీవోకే భారత్‌లో విలీనం కావాలని కోరుకుంటున్నారు. పాక్ అక్రమ కబ్జా నుంచి పీవోకేకి విముక్తి కల్పించి, భారత్‌లో అంతర్భాగంగా మార్చాలన్న సానుకూల ప్రయత్నాలను మొదలు పెట్టాలి. ఇదే క్రమంలో పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రజల అణచివేతపై పోరాడాలి. అలాగే మన కాశ్మీర్‌లో అశాంతి రాజేస్తున్న ఉగ్రమూకలను చీల్చి చెండాడాలి. 370 ఆర్టికల్ రద్దు చేశాక రాష్ట్రంలో సానుకూల దృక్పథంతో అభివృద్ధి జరుగుతోంది. అయితే అధికారంలోకి రాగానే దీన్ని పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ నిస్సిగ్గుగా ప్రకటించింది. ఇందుకు కొన్ని పార్టీలు వంతపాడాయి. ప్రజలు కూడా దీనిని అర్థం చేసుకుంటున్నారు. మొత్తంగా కశ్మీర్‌లో పరిస్థితులను చక్కదిద్దేందుకు గత కొన్నేళ్లుగా కేంద్రం తీసుకుంటున్న చర్యలు విఫలం అయ్యేలా స్థానిక నేతలు, పాక్ ప్రేరేపిత సంస్థలు పనిచేస్తూ వచ్చాయి. పాక్ ప్రత్యక్ష,పరోక్ష చర్యలతో కాశ్మీర్ శాంతిని అడ్డుకుంటోంది. ఉగ్రమూకలను ధ్వంసం చేస్తే పాక్ యుద్దానికే తెగించింది. ఈ దశలో ఇక గట్టి నిర్ణయంతో ముందుకు సాగడమే మంచిది. పాక్ తీరును నమ్మడానికి లేదు. అందుకే ఇక ఈ సమస్యను తీవ్రంగానే గుర్తించి ఇదే అవకాశంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను భారత్‌లో భాగంగా చేసే యత్నాలు ఆరంభించాలి.

# కాశ్మీర్ రాజకీయాల్లో మార్పు రావాలి

- పండిట్లకు ఉద్యోగ,ఉపాధి కల్పించాలి
- రాజకీయ స్వార్థ ప్రయత్నాలు తిప్పికొట్టాలి
- పాక్ దుశ్చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి



**న్యూఢిల్లీ,డిసెంబర్11 :** ఆర్టికల్ 370పై సుప్రీం తీర్పుతో బిజెపిని అప్రతిష్టపాలు చేయడమే లక్ష్యంగా అక్కడి నేతలు ఇంతకాలం చేసిన రాజకీయ డ్రామాలకు తెరపడనుంది. మళ్లీ 370ని పునరుద్ద రిస్తామన్న వారిని రాజకీయంగా ఏకాకులను చేయాలి. కాశ్మీర్ రాజకీయాల్లో ముఫ్తీలకు, అబ్దుల్లాలలకు సథానం లేకుండా చేయాలి. కేంద్రం తీసుకుంటున్న శాంతి చర్యలకు ఇంతకాలం మెహబూబా ముఫ్తీ కూడా గండికొట్టారు. పూర్తి పాక్ అను కూల విధానాలను నరనరాన జీర్ణించుకున్న హురియత్ నేతలు కాశ్మీర్‌లో శాంతి స్థాపనకు కేంద్రం చేసిన యత్నాలను గండికొట్టారు. అక్కడ 370 ఆర్టికల్‌ను అడ్డం పెట్టుకుని ఇంతకాలం హురియత్ నేతలు పాక్‌తో కలసి దేశ విద్రోహ చర్యలకు పాల్పడుతూ వచ్చారు. ప్రజలను రెచ్చగొడుతూ యువతను పక్కదారి పట్టించారు. కాశ్మీర్ అంశలో హురియత్ నేతలతోనే పాక్ ఎల్లవేళలా చర్చిస్తున్నారు. ఇక 370 రద్దతో హురియత్ నేతలకు స్థానం లేకుండ ఆపోయింది. అలాగే అక్కడి నుంచి తరిమివేయబడ్డ వేలాది కాశ్మీర్ పండిట్లతో కూడా సమస్యలు చర్చించడం ద్వారా వారిలో ధైర్యం కల్పించాలి. తాజాగా కేంద్రం తీసుకుంటున్న నిర్ణయంతో కాశ్మీర్‌లో అసలు జరుగుతున్నదేమిటో ప్రపంచానికి తెలిసింది. నిజానికి పండింట్లను ముందుగా వారిని తమ స్వస్థలాలకు పంపి రక్షణ కల్పించాలి. హురియత్ నేతలు ఒక్కరే కాశ్మీర్ ప్రజలు కాదని గుర్తుంచుకోవాలి. కనీస మర్యాద, గౌరవం లేకుండా తామేదో ఇతర దేశస్థుల మాదిరిగా ఇంతకాలం హురియత్ నేతలు వ్యవహరిస్తూ వచ్చారు. ఇంతకాలం వారి పెడధోరణికి నిదర్శనంగా గుర్తుంచుకోవాలి. అతివాద హురియత్ నాయకుడు సయ్యద్ అలీషా గిలానీ తదితరులు విచ్ఛిన్నకర ధోరణితో కాశ్మీర్‌లో మరింత ఆజ్యం పోస్తూ వచ్చారు. వారంతా కావాలని పాక్ కొమ్ముకాస్తూ భారత్‌లో వేర్పాటువాద కార్యకలాపాలకు మద్దతు పలికారు. వీరంతా తాము అనుకున్న రీతిలో కాశ్మీర్ నడవాలని అనుకున్నారు. పాక్ వీరికి భారత్ వ్యతిరేక ఉగ్రవాదాన్ని నూరి పోస్తోంది. 370 ఆర్టికల్ కాశ్మీర్ అభివృద్ధికి అడ్డుగా నిలవడమే గాకుండా కాశ్మీరీ పండింట్లకు చోటులేకుండా చేసింది. దీనిరద్దుతో ఇప్పుడు పండిట్లు తమ స్వస్థలాలకు చేరుకునే అవకావం వచ్చింది. ముందు పండిట్లను కాశ్మీర్‌లో స్వేచ్ఛగా జీవించే చర్యలు తీసుకోవాలి. అలా చేస్తేనే కాశ్మీర్ అందరిదన్న భావన ఉంటుంది. కాశ్మీరీ పండిట్లను జాడ లేకుండా తరిమేసినా గత ప్రభుత్వాలు ఏనాడూ అక్కడ నివారణ చర్యలు తీసుకుని అక్కడి ప్రజలను భారత్‌తో మమేకం చేయలేకపోయింది. రాజకీయ పార్టీలు కూడా ఇలాంటి విషయాల్లో ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తూ వచ్చాయి. ఎలాగో అక్కడ అధికార భాగస్వామ్యాన్ని సాధించిన బిజెపి కఠినంగా వ్యవహరించి సమస్యను పరిష్కరించడంలో చొరవ తీసుకున్న దానిని విఫలం చేశారు. పాక్ పాలకులతో స్నేహం పెంచుకోవడం ద్వారా తీవ్రవాద గ్రూపులు కాశ్మీర్‌ను నిత్యం కల్లోల క్షేత్రంగా రగిలిస్తూనే ఉన్నారు. అందువల్ల ముందుగా కాశ్మీర్ నుంచి తరిమివేయబడ్డ పండిట్లను ఇతర ప్రాంత ప్రజలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అలా చికిత్సకు శ్రీకారం చుట్టాలి. అప్పుడే మిగతా వర్గాల ప్రజలు కూడా విశ్వాసంలోకి తీసుకునే ప్రయత్నం చేయాలి. ఇందుకోసం కొంత కఠిన వైఖరినే కేంద్రం అవలంబించాలి. ఇక్కడ శాంతి కోసం చేసే ప్రతి ప్రయత్నాన్నీ ఇక్కడ తీవ్రవాదులు ఎగదోస్తూ చిచ్చు రేపుతున్నారు. రాజకీయ లబ్ధికి వీటిని ఉపయోగించుకుంటున్న నేపథ్యంలో అందుకు తగ్గట్లుగా వ్యూహాలు ఉండాలి. నరేంద్రమోదీ ప్రభుత్వం కాశ్మీర్ సమస్య, కాశ్మీర్ పట్ల వివేకవంతమైన వైఖరితో ముందుకు వెళ్లడం స్వాగతించాలి. ప్రధాని మోడీ ప్రయత్నాలు ఫలించాలంటే ప్రతిపక్షం కూడా ఆయనకు బాసటగా ఉండాలి. అయితే పక్కలో బల్లెంలా ఉన్న పాక్ పాలకులు కాశ్మీర్‌లో ఆజ్యం పోస్తూ ఉగ్రవాదులను ఎగదోస్తున్నారు. భారత్‌లో అలజడి సృష్టించేందుకు పాక్ చేస్తున్న ప్రయత్నాలు ఈ నాటివి కాదు. భారత్ నుంచి విడివడ్డ నాటి నుంచి అంటే 1947 నుంచి కుట్రలు పన్నుతూనే ఉంది. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు సృష్టించి తీవ్రవాదులను దేశం దాటించాలని అక్కడి సైన్యం చూస్తోంది. సరిహద్దుల్లో తీవ్రవాదలును చొప్పించేందుకు సిద్దంగా ఉన్న పాక్ సైన్యం కాల్పుల ద్వారా తరచూ దృష్టి మరల్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. సరిహద్దులో పాకిస్థాన్ పదేపదే కాల్పులకు తెగబడుతున్న తీరు దాని కుత్సిత బుద్ధికి నిదర్శనంగా చెప్పుకోవాలి. పాక్‌కు మాటలతో సమాధానం చెప్పలేమని గతానుభవాలను బట్టి తెలుసుకోవాలి. పాక్‌లో అంతర్గ సంక్షోభాలు వచ్చినప్పుడల్లా ఇలా భార్‌తపైకి దాడులకు దిగుతారు. పాకిస్తాన్ ప్రజలను రెచ్చగొట్టేందుకే కాశ్మీర్ విషయంలో ఎప్పుడూ వివాదం సృష్టిస్తూనే ఉంటారు. ఆక్రమిత కాశ్మీర్ ఇప్పటికీ ఈ సమస్య రాజుకుంటూనే ఉంది. దౌత్య పరంగా తప్పటడుగుల వేయడంతో భారత్‌కు తిప్పలు తప్పలేదు. ఇప్పటికైనా మోడీ దీని పరిష్కారాన్ని చేతల్లోకి తీసుకోవ డం ద్వారా శాశ్వత పరిష్కారానికి తెగువ చూపారు. దీనికి సుప్రీం ధర్మాసనం కూడా మద్దతు తెలిపింది.

# అడవిదొంగలపై ఆలస్యంగా చర్యలు

## ఇప్పటికే నష్టపోయిన సంపద ఎంతో?

**ఆదిలాబాద్,డిసెంబర్11 :** అడవుల జిల్లా ఆదిలాబాద్‌ను అందిన కాడికి దోచుకున్నారు. అడవులను పూర్తిగా ధ్వంసం చేశారు. వన్యప్రాణులను ఇష్టం వచ్చినట్లుగా వేటాడారు. ఆదిలాబాద్ జిల్లా అంటే దట్టమైన దండకారణ్యంతో ఒకప్పుడు అడవుల జిల్లాగా పేరు ఉండేది. ఆకాశాన్ని ముద్దాడే టేకు వృక్షాలతో కనుచూపు మేర పచ్చని చెట్లతో, పక్షుల కిలకిలరావాల, చెంగుచెంగున ఎగిరే జింకలతో అహ్లాదకరంగా ఉండేది. స్మగ్లర్ల, వేటగాళ్ల ధన దాహానికి అటవీశాఖ అధికారుల అవినీతి, అక్రమాలు తోడవడం తో అడవి తల్లి నేలకొరగగా, వన్యప్రాణులు అంతరించిపోయే దుర్భర పరిస్థితి దాపురించింది. కవ్వాల్ అభయారణ్యంతోపాటు జిల్లాలోని ఇతర అటవీ ప్రాంతాల నుంచి టేకుతోపాటు ఇసుక, రాయి, మొరం అక్రమంగా తరలిస్తున్నారు. ఈ విషయం అంతా కింది స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు తెలిసినప్పటికీ మామూళ్లు తీసుకుని మౌనంగా ఉంటున్నారనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. అటవీశాఖ చెక్‌పోస్టుల్లోని సిబ్బంది అడవుల నుంచి అక్రమ కలప, ఇసుక, రాయి, వన్యప్రాణుల మాంసాన్ని తరలించకుండా చర్యలు తీసుకోవాల్సి ఉండగా వాటిని ఆ వాహనాల నుంచి డబ్బులు తీసుకు ని వదిలిపెట్టడంతోపాటు– ఇతర వాహనాల నుంచి కూడా ఎంతో కొంత ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రిజర్వు ఫారెస్టులో చెరువుల నిర్మాణాలు చేపట్టరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ పెంబి రిజర్వు ఫారెస్టులో చెరువులను నిర్మించారు. జిల్లా విస్తీర్ణంలో ఒకప్పుడు 40 శాతం ఉన్న అడవి ఇప్పుడు చాల తక్కువ శాతంలో ఉంది. జిల్లా నుంచి ప్రతి రోజు లక్షలాది రూపాయల విలువ చేసే టేకు కలప కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్ అక్రమంగా తరలిపోతుంది. ఆదిలాబాద్ టేకు కలపకు ఇతర ప్రాంతాల్లో మంచి డిమాండ్ ఉండడంతో స్మగ్లర్లకు కాసుల వర్షం కురిపిస్తోంది. కోట్లాది రూపాయల కలప అ క్రమంగా తరలిపోతుంటే లక్షలాది రూ పాయల అక్రమ కలపను అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకుంటున్నా రు. జింక, దుప్పులు, అడవి పంది తదితర వన్యప్రాణులను వేటగాళ్లు హతమార్చి మాంసాన్ని కరీంనగర్, వరంగల్, హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. జిల్లాలో కలప స్మగ్లర్లు, వన్యప్రాణుల వేటగాళ్లు ఎవరూ, వారు ఎక్కడికి సరఫరా చేస్తున్నారనే విషయాలు అటవీశాఖ అధికారులకు తెలిసినప్పటికీ వారు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి పట్టించుకోడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అటవీ ప్రాంతంలోని 2 వందల ఎకరాల్లోని కోట్లాది రూపాయల విలువ చేసే టేకు వృక్షాలను గిరిజనులు పోడు వ్యవసాయం పేరిట నరికివేశారు.వందలాది ఎకరాల్లోని వేలాది టేకు వృక్షాలను నరికి అక్రమంగా కలపను ఇతర ప్రాంతాలకు ఇప్పటికే తరలించుకు పోయారు. అటవీ సంపద నాశనం కావడానికి కారకులైన ఆ శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అడవిని, కవ్వాల్ అభయారణ్యం నుంచి చిన్న కర్ర కూడా బయటకు వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. గతంతో పోలిస్తే భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. ఎలాంటి అక్రమాలకు పాల్పడ్డా కఠినంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు.

## రక్తనిధి నిల్వలో నిర్లక్ష్యం తగదు

**విజయవాడ,డిసెంబర్11 :** సురక్షితమైన రక్తం అందుబాటులో ఉండేలా చూడడానికి, జిల్లాకొక ప్రభుత్వ రక్త నిధి కేంద్రం స్థాయి పెంచడం ద్వారా నాణ్యమైన సేవలందించాలని సిఫార్సు చేసినా ఫలితం లేకుండా పోతోంది. ఇప్పటి వరకు జిల్లాలో అలాంటి రక్త నిధుల ఏర్పాటు అంతంతమాత్రంగానే ఉన్నాయి. రక్తం సేకరించిన తేదీ, దాతపేరు, చిరునామా, వయస్సు, బరువు, హిమోగ్లోబిన్ (హెచ్‌బీ) శాతం, రక్తం గ్రూపు మొదలైన అంశాలను సూచిస్తూ రక్తదాతల రిజిస్టర్‌ను రక్త నిధి కేంద్రాలు నిర్వహించాలి. ఆరోగ్యంగా ఉండి రక్తదానానికి ఒప్పుకున్న దాత నుంచి మాత్రమే రక్తం సేకరించినట్టు సంచులపై సూచికలు అతికించాలి. అంతే కాక నిర్ణీత ప్రమా ణాలు లేని రక్త నిల్వలను నాశనం చేసేందుకు, రక్త మార్పిడి ద్వారా అంటురోగాలు ప్రబలకుండా చూసేందుకు ఇది దోహద పడుతుంది. దీనివల్లరోగులకుఅనుకూలంకానిరక్తంఇచ్చే ప్రమాదం ఉండదు. జిల్లాలోని రక్త నిధి కేంద్రాలను కలుపుకుని రక్త నిధులన్నింటిలోనూ సేకరించిన రక్తపు యూనిట్లు–, నిర్ణీత గడువులోగా ఉపయోగించకపోవడం వల్ల పడేయాల్సి వస్తోందని ఆడిట్ అధ్యయనంలో తేలింది.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




**'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...**

**–ఎడిటర్**

# మూడు దార్లు కలిసే కూడలి



ఒక దారి నున్నటి సిమెంట్ రోడ్డు....వేరొకటి ముళ్ళ తోను, రాళ్లతోకూడిన ఇ సుక బాట....ఆ రెండింటికీ మద్య , వానలకు. వరదలకు కొట్టుకుని పోయి ఎగుడుదిగుడుగ ఉన్న గతుకులరోడ్డు. ఆ మూడు దార్ల కూడలిలో ,గతుకుల రోడ్డు పై నిలబడి,అందమైన సిమెంట్ రోడ్డును,ముళ్ళబాటను మార్చి మార్చి చూస్తున్నది ఒక కన్య.ఆమె వెనుకగా బక్క చిక్కి నట్లుగా నడి వయసు మనుషులు ఆమెను ఎలాగైనా ఆ సిమెంట్ రోడ్డు పై పయ నింపచేయలని ,అష్టకష్టాలు పడి సంపాదించిన డబ్బును లెక్క పెట్టుకుం టూ సిమెంట్ రోడ్డు ఎక్క టాని కి ఆ డబ్బు సరిపోదని తెలుసు కుని ,ఇక డబ్బుసంపాదించే మార్గం తెలియక తమ కోరిక ను చంపుకోలేక నిస్సహాయు లై ఆశ గా సిమెంట్ రోడ్డు వైపు చూస్తున్నారు.ఆ కన్య సిమెంట్ రోడ్డు ను,రోడ్డు పైనవిలాస పురుషులను , బక్క చిక్కిన తన వారిని చూస్తూ సిమెంట్ రోడ్డు వైపు వారిని అసహ్యంగా చూసి విసురుగా తల తిప్పుకుని ఇసుకబాట ను నిశి తంగా పరిశీలిస్తూ, ఒక ని ర్ణ యానికి వచ్చినట్లు గా తల పంకించి ,పక్కనే వున్న నడివయసు మనిషి తో ఏదో చెపుతుంది.ఆమె నిశ్చయాన్నీ మార్చుకోమని అతడు నచ్చచెపుతున్నాడు.ఆమె తల అడ్డం గా తిప్పుతూ ఆశీర్వచనం కోసం అతని పాదాల వద్ద వ్రాలి నమస్కరించి,ముళ్ళతో నిండిన ఇ సుక బాట వైపుగా పయనిస్తూ ,వెనక్కి తిరగకుండా ,తన లక్ష్యాన్ని చేరు కునేందుకు తదేక దీక్షతో ముందుకు సాగి పోయింది...

తుళ్ళి పడి లేచింది స్వప్న.చుట్టూ పరికించి చూస్తూ తను కల కన్నట్లు గా తెలుసు కుంది.కల లో నైనా తన సమస్యకు చక్కటి పరిష్కారం దొరికింది... ఎంత చక్కటి కల!...కట్నం ఇవ్వటం ఆచారమని ....ఆ ఆచారం. తో నిర్మింపబడిన సంప్రదాయపు సిమెంట్ రోడ్డు.....దానిపై నడిచే హక్కు కట్నాల మార్కెట్ లో అధిక ధర తో మగాడ్ని కొనుక్కోగల స్థోమత వున్నవారికి మాత్రమే!..రెండవది ముళ్ళ తో నిండిన ఇసుక బాట. ఈ దారంటు ఉన్నట్లు చాలా మందికి తెలిసినా...ఆ దారి వైపు కన్నెత్తి కూడా చూడరు...సరికదా...ఆ బాట వైపు పయనించిన వారిని వెలి వేస్తారు. మూర?త్వపు ముళ్ళతోను,కులమతాల కుళ్లు తోను రాళ్ళ తోను కప్పబడిన ఆ దారి అందమైన సిమెంట్ రోడ్డు లా మార్పు చెందాలంటే ఆ ముళ్ళను కుళ్ళును రాళ్ళను తుదముట్టించే,నవసమా జాన్నీ కోరే నవ ర్మాతలు,అభ్యుదయ వాదులు,ఆ బాట వైపు పయనించి,ఆ దారి ము ళ్ళదారి అనే అపోహను తొలగించి ...ప్రజలంతా ఆ బాట వైపు పయనించే టట్లు గా అభ్యుదయానికి తోడ్పడాలి.వరకట్న దురాచారం, కులమత కుటి లత్వం..లేని ఆ రోడ్డు"నవ సమాజ నాంది మార్గం"అంటే బాగుంటుంది. ఈ బాట వైపు పయనించే వారికి ఓర్పు,సహనం, త్యాగశీలతలు సుగుణాలు గ కలిగి వుండాలి.అవే వారి భవిష్యత్తు కు శ్రీరామ రక్ష.మూడవది మధ్యతరగతి బ్రతుకులకు ప్రతీక గా నిలిచిన గతుకుల రోడ్డు.. కట్నాల వరదలో బ్రతుకులు కొట్టుకు పోతున్నా ఆచారం అంటూ ఇంకా ఆ ,వ్యసనాన్ని,పట్టుకు వ్రేలాడు తారే కాని ధైర్యం గా తమ పిల్లల్ని నవసమాజపు బాట వైపు వెళ్ళ నీయరు.సంఘానికి భయపడి కొంత,ఆ బాట లో తాము ఊహిస్తున్న భయంకర భవిష్యత్తు కి భయపడి కొంత వారు ఆ బాట వైపు చూడటానికి సాహసించరు. ఇది తన కల కి అర్థం.ఏమైనా తాను ఈ ఆచారాల సంకె ళ్ల లో ఇరుక్కోదు.కష్టమైనా , నిష్టూర మైనా కలలోని కన్య నిర్ణయమే తనకు మార్గదర్శకం అందుకు తన తల్లి దండ్రులు ఒప్పుకున్నా లేకపోయినా అదే తుది నిర్ణయం.మధ్య తరగతి కుటంబాలలో సంప్రదాయం పేరిట , తర తరాలుగా వస్తున్న ఈ కట్నాల దురాచారం రూపు మాపాలంటే తల్లిదండ్రులు తమ పిల్లల్ని పెళ్లి చేయటం కోసమే పెంచకుండా ,వీలైతే ఒంటరి గా నైనా జీవించ..గల ..ధైర్యాన్ని వారిలో పెంపొందించాలి.ప్రతి ఆడపిల్ల నైతిక పత నానికి దిగజారక ,కులమత వ్యవస్థ ను లెక్కచేయకుండా, కట్నానికి అమ్ముడు పోని యువకుడి కోసం ఎదురు చూడాలి. ఒకొకప్పుడు ఆ నిరీక్షణ లో నిరాశ మిగిలినా అధైర్య పడ రాదు. అలా ఎందరో కన్య జీవితాల త్యాగ ఫలితంగా నైనా ఈ దురాచారాన్ని రూపుమాపాలి.అందుకే తను కట్నం తో వరుడు ని కొనుక్కోకుండ.... ఏదో ఉ ద్యోగాన్ని సంపాదించుకుని కల లోని కన్య లానే ఎవరు నడవని ముళ్ళబాట లోనే పయని ప్రయని స్తా ను. అదృష్ట వశాత్తూ ,నా ఆశయాలకు సరిపడే యువకుడు నా దారి లో కలిస్తే ,అతడు ఏ కులమైనా మతమైనా,అతని తోనే చివరి వరకు పయనిస్తాను.లేక పోయినా నిరాశ పడను. ఎలాంటి మానసిక బలహీనతలకు లోనవ్వక ఒంటరిగానే జీవిస్తా."ముదురుతున్న ఆలోచనలకు ఫుల్ స్టాప్ పెట్టి ,తన ఆశయాన్ని ఆచరణ లో పెట్టటం కోసం ,తను తీసుకున్న నిర్ణయాన్ని తల్లిదండ్రులకు తెలియచేసి వారి ఆశీర్వాదం పొందటం కోసం హుషారు గా మంచం దిగి ముందుకు. సాగి పోయింది.'స్వప్న.'

సత్యవీణ మంద్రేటి

# శబరిమలలో విషాద ఘటన

## క్యూలైన్‌లో కుప్పకూలిన బాలిక

## ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి

**తిరువనంతపురం,డిసెంబర్11 :** శబరిమలలో విషాద ఘటన జరిగింది. అయ్యప్ప స్వామి దర్శానికి వెళ్లి తమిళనాడుకు చెందిన 11 ఏళ్ల బాలిక శనివారం మృతి చెందింది. కొద్ది రోజులుగా గుండె జబ్బుతో బాధపడుతున్న బాలిక ఇటీవల స్వామి దర్శనం కోసం వెళ్లింది. సుదీర్ఘ సమయం పాటు యాత్రికుల రద్దీ మధ్య క్యూలో కుప్పకూలిపోయి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. శబరిమల ఆలయానికి ప్రస్తుతం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. యాత్రికులు స్వామి దర్శానానికి 18 గంటల వరకు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో చాలా మంది భక్తులు స్వామి వారిని వేగంగా దర్శించుకోవడం కోసం క్యూలైన్లలో ఏర్పా?ట చేసిన బారికేడ్లను దూకడంతో పరిస్థితి గందరగోళంగా మారింది. భక్తుల మధ్య తోపులాట జరిగింది. పెరుగుతు న్న రద్దీ, ఆందోళనలపై స్పందించిన కేరళ దేవదాయశాఖ మంత్రి రాధాకృష్ణన్, ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డు అధ్యక్షుడు సీఎస్ ప్రశాంత్ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వర్చువల్ క్యూ బుకింగ్ పరిమితిని 10,000 తగ్గించారు. అంతకు ముందు రోజుకు 90,000 వేలు ఉండగా దానిని 80,000కు కుదించారు. భక్తులకు భద్రతా చర్యలను బలోపేతం చేయడానికి, కేరళ ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ సన్నిధానం వద్ద ప్రత్యేక రెస్క్యూ అంబులెన్స్ సేవ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. భక్తుల మధ్య ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే తక్షణ వైద్య సాయం అందించే ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. బరిమలలోని అయ్యప్ప క్షేత్రానికి భక్తుల రద్దీ పెరగడంతో దర్శన సమయాలను గంటపాటు పెంచుతూ ట్రావెన్‌కోర్ ఆదివారం నిర్ణయం తీసుకుంది. మాములూగా రెండో దర్శన సమయం సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఉంటుంది. దానిని మధ్యాహ్నం 3 నుంచి 11 గంటల వరకు సవరించాలని బోర్డు నిర్ణయించినట్లు జిల్లా పరిపాలన అధికారి తెలిపారు. దర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు నీరు, బిస్కెట్లు అందిస్తున్నట్లు అధికారి తెలిపారు. అయ్యప్ప దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు సరిగా లేవని, భక్తులు దర్శనం కోసం 15 నుంచి 20 గంటలపాటు వేచి ఉండాల్సి వస్తోందని అసెంబ్లీలో ప్రతిపక్ష నేత వీడీ సతీషన్ ఆరోపించారు. భక్తులకు నీరు కూడా అందించడం లేదని ఆరోపించారు. భక్తులకు సహాయం చేయడానికి శబరిమల వద్ద తగినంత మంది పోలీసులను మోహరించడం లేదని, యాత్రికుల ఏర్పాట్లకు సంబంధించి కేరళ హైకోర్టు మార్గదర్శకాలను అమలు చేయలేదన్నారు. అంబులెన్స్ సేవలు కూడా అందుబాటులో లేవని సతీషన్ ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణ చర్యలు తీసుకోకుంటే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. దర్శనం కోసం 10–12 గంటలకు పైగా క్యూలైన్లలో నిల్చున్నట్లు పలువురు భక్తులు టీవీ ఛానళ్లలో ఫిర్యాదు చేయడం కనిపించింది. శబరిమలకు వెళ్లే మార్గంలో కూడా యాత్రికులు ట్రాఫిక్ జామ్‌లలో చిక్కుకున్నారు. శబరిమల వద్ద భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఐజీ స్పర్జన్ కుమార్ మాట్లా డుతూ.. రోజుకు 75,000 మంది భక్తుల సంఖ్యను పరిమితం చేయాలని ట్రావెన్స్ కోర్ దేవస్థానం బోర్డును అభ్యర్థించారు. ప్రస్తుత మూడవ దశ తీర్థయాత్రలో ప్రతిరోజూ వర్చువల్ క్యూ ద్వారా 90,000 బుకింగ్‌లు, స్పాట్ బుకింగ్ ద్వారా దాదాపు 30,000 మంది భక్తుల సంఖ్య పెరిగిందని ఆయన చెప్పారు. ఈసారి ఎక్కువ మంది పిల్లలు, మహిళలు, వృద్ధులు ఉన్నారని, ఇవి భక్తులను పతినెట్టంపాడి త్వరగా అధిరోహించే ప్రయత్నాలను ప్రభావితం చేశాయని అధికారి తెలిపారు.

prajamantalau daily pages (12-12)_times of varha main (13-2).qxd 12/12/2023 12:26 AM Page 4



## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని (మాతా శిశు) పరిశీలించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**జగిత్యాల డిసెంబర్ 11 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రినీ (మాతా శిశు) పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. అనంతరం 500 కోట్లతో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఆసుపత్రిలో రోగులతో, బాలింతలతో మాట్లాడుతూ.... ఆసుపత్రిలో సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ను అడగగానే మెడికల్ కాలేజ్ ని మంజూరు చేశారు. 500 కోట్లతో మెడికల్ కాలేజీ నిర్మించుకుంటున్నాం. మెడికల్ కాలేజీ వల్ల పేదలకు అన్ని రకాల వైద్య సేవలు అందుతున్నాయి. ఒకప్పుడు ఎక్స్ రే కూడా సరిగా ఉండకపోతుండే, కానీ ఇప్పుడు రెండు కోట్లతో సిటీ స్కాన్ ఏర్పాటు చేసుకున్నాం. పేదలకు అందుబాటులో వైద్యం. ప్రభుత్వ ఆసుపత్రిలో నరాల వైద్యులు అందుబాటులో ఉన్నారు. ఒకప్పుడు 15 మంది వైద్యులు ఉంటే నేడు 150 మంది వైద్యులతో పేదలకు వైద్యం చేస్తున్నారు. కిడ్నీ బాధితులకు ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్‌ని ఏర్పాటు చేశాం అన్నారు. వెంట వైద్య సిబ్బంది,బి అర్ ఎస్ నాయకులు ప్రణయ్, గిరి, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## బొమ్మ వెంకన్న 82వ జయంతి



**ఎల్కతుర్తి డిసెంబర్ 11 (ప్రజామంటలు):** స్వర్గీయ ఇందుర్తి మాజీ శాసన సభ్యులు బొమ్మ వెంకటేశ్వర్లు (వెంకన్న) 82వ జయంతి వేడుకలు ఈరోజు ఎల్కతుర్తి మండల కేంద్రంలో బొమ్మ వెంకన్న చిత్రపటానికి పార్టీల అతీతంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అభిమానులు పెరుగు మధుసూదన్, అంచనగిరి వెంకటరమణ, కొమ్మిడి శ్రావణ్ రెడ్డి, గొడిశాల వినయ్ గౌడ్, ఘనబోయిన నాగరాజు, దాట్ల సుధాకర్, శనిగరపు సాహూ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ కళాశాల విద్యార్థులచే రైతులకు అవగాహన సదస్సు



**ఎల్కతుర్తి డిసెంబర్ 11 (ప్రజామంటలు):** ఎస్ఆర్ యూనివర్సిటీ వ్యవసాయ కళాశాల విద్యార్థులచే రైతులకు అవగాహన. ఎల్కతుర్తి మండలం, దామెర గ్రామంలో వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా సోమవరం ఎస్ఆర్ యూనివర్సిటీ వ్యవసాయ కలశాల విద్యార్థుల గ్రామంలోని రైతులకు వివిధ పంటలు, పచ్చి ఎరువులు, జీవ ఎరువులు, ముందస్తు ఉపకరణాల సమూహాలు, ఐటికే ఉత్పతులు,గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ సుచిత్ కుమార్, శ్రీకర్ రెడ్డి అధ్వర్యంలో విద్యార్థులు వి. లయ, జి. మనీషా, బి. సుస్మిత, ఎ. అమృత, బి. పూజిత, డి. కీర్తి నిర్వహించారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేసినందుకు గాను విద్యార్థులు మరియు అధ్యాపకులను వ్యవసాయ కళాశాల డీన్ డా.జి. భూపాల్ రాజ్ అభినందిస్తూ గ్రామ రైతులకు, దామెర ఊరి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అందుబాటులో ఉంటాం.. వాగ్దానాలన్నీ అమలు చేస్తాం

### ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి డిసెంబర్ 11 (ప్రజామంటలు):** నియోజక వర్గం ప్రజలకు శాసన సభ సమావేశాలు మినహాయించి, అనునిత్యం అందుబాటులో ఉండి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కృషి చేస్తానని, సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటానని ధర్మపురి శాసన సభ్యులు లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం ధర్మపురి ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం ఆవరణలో మహాలక్ష్మి, చేయూత కార్యక్రమాలను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పుష్కర కాలం అనంతరం అధికారిక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ అధికారులకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ, ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రజలకు సేవ చేయడం తమ ప్రధాన లక్ష్యం అన్నారు. అధికారులు ప్రభుత్వ పథకాల అమలులో ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తేవాలని, ప్రతీ ఒక్కరికీ అందేలా అమలు పరచాలని అన్నారు. మహిళలకు ఇబ్బంది కలుగకుండా ఆర్టీసి బస్సులు ఎక్కవ సంఖ్యలో అవసరమైన రద్దీ ఉన్న ప్రాంతాల్లో నడిపించాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారంటీ పథకాలను అమ్లుచేయనున్న సందర్భంలో రెండు గ్యారంటీ లను ప్రకటించి అమలు చేస్తున్నదని, అందులో భాగంగా మహిళలు ఉచిత రవాణా, రాజీవ్ ఆరోగ్య శ్రీ లో 10 లక్షల వరకు వైద్య సేవలు పెంచడం జరిగిందని తెలిపారు. ప్రతీ మహిళా, ప్రతీ లబ్దిదారులు ఈ కార్యక్రమాలను సద్వినియోగ పరచుకోవాలని అన్నారు. అనంతరం జీరో టికెట్, రాజీవ్ ఆరోగ్య శ్రీ పోస్టర్ లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఆర్టీసి బస్సుల్లో మహిళలకు జీరో టికెట్ లను అందించి, బస్సులో కొంత దూరం ప్రయాణం చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ లక్ష్మి నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, ఆర్టీసి డిపో మేనేజర్ సునీత, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్ రమేష్, స్థానిక కౌన్సిలర్ లు, ఎంపిడిఒ లు, సర్పంచులు, ఆశ, ఎఎన్ఎం లు, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిలో కార్తీక సోమవార స్నానాలు

### అంబరాన్ని తాకిన భక్త్యావేశాలు

### (రామ కిష్టయ్య సంగన భట్ల)



**ధర్మపురి డిసెంబర్ 11 (ప్రజామంటలు):** ధర్మపురి క్షేత్రంలో నిర్వ హిస్తున్న కార్తీక మాసోత్సవ వేడుకల సందర్భంగా కార్తీక చివరి సోమవారం క్షేత్రానికి అధిక సంఖ్యలో భక్తులు చేరుకున్నారు. కార్తీక మాసాంతర్గత కృష్ణ పక్ష త్రయోదశి, చతుర్దశి యుత పర్వదిన సందర్భంగా ధర్మపురి క్షేత్రంలో భక్తుల రద్దీ అధికమైంది. కార్తీకమాసం అన్ని మాసములలో, అత్యంత పవిత్రమైనదిగా భావించ బడుతూ, ఈ మాసం లో చేయదగిన పుణ్య కార్యక్రమాలలో నదీ స్నానం, ఉపవాసం, పురాణ పఠనం, శ్రవణం, దీపారాధనం, దీప, దానం, తులసిమాల ధారణం, సాలగ్రామ పూజ, దైవ పూజ, వనభోజనం కాగా, ప్రధానంగా వీటిలో విశేష పుణ్య ఫలాలను ఇచ్చేది. నదీ స్నానంగా భావించ బడుతున్న క్రమంలో ధర్మపురి క్షేత్రానికి కార్తీక స్నానాలు చివరి రోజులు కావస్తున్నందున భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నది.

### కార్తీక సోమవార ప్రత్యేకత:




కార్తీక సోమవారం పర్వదినానికి ప్రత్యేకత ఉంది. శివునికి కార్తీక సోమవారం అత్యంత ప్రి మైన దినం. జాతికుల రహితంగా ఈరోజంతా ఉప వాసం ఉండి నదీ స్నానమాచరించి, శక్తికొద్దీ దానధ ర్యాలు చేసి, శివుని బిల్వ పత్రాలతో పూజించి, అభి షేకించి, రాత్రి నక్షత్ర దర్శనానంతరం భజించి, భజించి రాత్రంతా జాగరణ చేసి, పురాణ శ్రవణం గావించాలని పురాణాలు స్పష్ట పరుస్తున్నాయి. తెల్ల వారి నదీ స్నానం చేసి తిలాదానం, అన్నదానాలు చేయాలని వివరిస్తున్నాయి. సోమవారం శివపూజ చేస్తే కైలాస ప్రాప్తి, విష్ణుపూజ గావిస్తే వైకుంఠ ప్రాప్తి కలగగలదని స్కంద పురాణం చెపుతున్నది. సోమవారం శివాలయాలలో ఆవునేయితో, కొబ్బరి నూనెతో, అవిసె నూనెతో, విప్పనూనెతో లేదా అది మంగా అముదంతో దీపాలు వెలిగించాలని సోమవార వ్రతం వివరిస్తున్నది.

### సోమవార వ్రత సంప్రదాయాచరణ:

ధర్మపురి క్షేత్రంలో అనాదిగా కార్తీక సోమవార వ్రతాచరణ పాటించడం జరుగుతున్నది. చివరి సోమవారం సందర్భంగా ఏటా సుదూర ప్రాంతాలనుండి భక్తులు, సాంప్రదాయా చరణాసక్తులు రావడం పరిపాటిగా మారింది. ఈ నేపథ్యంలోనే నదీస్నానం, దైవ దర్శ నార్థం అశేష భక్తులు క్షేత్రానికి అరుదెంచారు. ఉద యాత్పూర్వం నుండే పవిత్ర గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించి, దైవ దర్శనార్థం దేవస్థా నంలోని ప్రధానాలయాలకు తరలి వెళ్ళారు. వేకువ జామునే ఆలయాల అర్చకులు వేద మంత్రాలతో, 'మంగళ వాద్యాలతో దేవస్థానం నుండి గోదావరికి వెళ్ళి పవిత్ర నదీ జలాలను తెచ్చి స్థానిక ఇలవేలుపులను అభిషేకించారు. ప్రధానాలయాలైన శ్రీయోగా నందు, ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ, శ్రీవేంకటేశ్వర, వేణుగోపాల, యమ ధర్మరాజు ప్రసన్నాంజనేయ, శ్రీరామలింగేశ్వరాలయాలలో ఉదయం 5 గంటల నుండి ప్రత్యేక అర్చనలు, పూజలు, అభిషేకాలు, కంకుమార్చనలు, నిత్య కళ్యాణాది కార్యక్రమాలను నిర్వహించగా, సాంప్రదాయాచరణాసక్తులైన భక్తులు పాల్గొన్నారు. మొక్కులు తీర్చు కున్నారు. దావస్థాన ప్రాంగణాంతర ఉసిరిక వృక్షంవద్ద కార్తీక దామోదరునికి ఈసందర్భంగా ప్రత్యేక పూజలొనరించారు. భక్తిపారవశ్యులైన ముత్తయిదువలు ఉసి ఒక చెట్టుచుట్టూ సనాత ఆచార ప్రకారం ప్రదక్షిణలు గావించారు. ఉసిరికలను దానం చేసుకున్నారు. విష్ణు ఆర్పకార్థం వత్తుల దీపాలను వెలిగించారు. పవిత్ర గోదావరి నదీ జలాలలో దొప్పలలో వెలిగించిన కార్తీక దీపాలను వదిలి పెట్టారు. శ్రీరామలింగే శ్వర ఆలయంలో ప్రత్యేక చండి ప్రదక్షిణలను ఆత రించారు. పంచోపనిషత్ యుక్త వేదోక్త సాంప్రదాయ పద్ధతిలో పూజలను నిర్వహించారు.

# ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

### ప్రజావాణిలో 25 ఫిర్యాదులు

### జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



**జగిత్యాల డిసెంబర్ 11 (ప్రజామంటలు):** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర లతో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ఎన్నికల నిబంధనల మేరకు ప్రజావాణి ఇన్నిరోజులు నిర్వహించబడలేదని, ఎన్నికలు పూర్తి అయినందున ప్రజావాణి నిర్వస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తార ని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కా రానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 25 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర, కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డిఒలు, రాజేశ్వర్, మధు, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల సాధనకై కృషి చేద్దాం



**గద్వాల డిసెంబర్ 11 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రం లోని టీ.ఎన్.జి.ఓ. భవనంలో పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఐ.ఎన్.టి.యు.సి. జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాశ్ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లా లోని అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న ఉద్యోగులను (రెగ్యులర్, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్) ఐ.ఎన్.టి.యు.సి. యూనియన్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చురుగ్గా చేపట్టాలని ఆయన అన్నారు. జిల్లా లో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఉద్యోగులకు భరోసా ఇచ్చారు. క్షయ వ్యాధి విభాగం లో పనిచేస్తున్న అన్నీ క్యాడర్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఆయన అన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించాలని, ఆయన అన్నారు. అతి త్వరలోనే జిల్లా లోని అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను విజిట్ చేసి వారి సమస్యల కొరకు జిల్లా కార్యవర్గం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాశ్, సలహా దారులు హుస్సేన్, విజయ భాస్కర్, సాదిక్, జిల్లా నాయకులు శ్రీనివాసులు, కిరణ్ కుమార్, రామకృష్ణ, అబ్రహం, హనుమంతు, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

## త్రికూటేశ్వర ఆలయానికి స్టీల్ మెట్ల బహుకరించిన దోమకుంట్ల స్వరూపారాణి

### దాతల సహకారముతో అభివృద్ధి పనులు



**భీమదేవరపల్లి డిసెంబర్ 11 (ప్రజామంటలు):** మండలంలోని ముత్తారం గ్రామములో కాకతీయుల కాలంలో నిర్మించిన అతి ప్రాచీనమైన త్రికూటేశ్వర ఆలయం దాతల సహకారంతో నూతన శోభను సంతరించుకుంటున్నది. నాటి కాలంలో నిర్మించిన పెద్ద రాతి మెట్ల ద్వారా దైవ దర్శనానికి వెళ్లాలంటే భక్తులకు తీవ్ర అసౌకర్యంగా ఉండేది. వృద్ధులు, మహిళలు, పిల్లలు ఆలయ పైభాగానికి చేరాలంటే చాలా ఇబ్బంది పడవలసి వచ్చేది. విషయాన్ని తెలుసుకున్న భక్తురాలు దోమకుంట్ల స్వరూపరాణి, ఆమె కుమారులు సంతోష్ – కవిత, సతీష్ – గౌరీ సుమారు రూ. 50 వేలతో స్టీలు మెట్లను నిర్మించి ఆలయానికి బహుకరించారు. దీంతో భక్తులకు సులభంగా దర్శన భాగ్యం కలుగుతున్నది. దర్శనానికి వచ్చిన భక్తులు దాతలు సరూపారాణి ధాతృత్వాన్ని కొనియాడుతున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారి కుటుంబాన్ని ఘనంగా సత్కరించి, ఆ పరమశివుని కృప ఎల్లప్పుడూ వారి మీద ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

prajamantalau daily pages (12-12)_times of varha main (13-2).qxd 12/12/2023 12:26 AM Page 5



# మీ నమ్మకాన్ని వమ్ముచేయకుండా పనిచేస్తా

**ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**హుజురాబాద్ అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తా**

**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి**



**జమ్మికుంట డిసెంబర్ 11 (ప్రజామంటలు):** ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గం తరఫున బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసిన కౌశిక్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించిన హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలతోపాటు టిఆర్ఎస్ పార్టీ కుటుంబానికి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం జమ్మికుంట లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలు ఏ నమ్మకంతో నైతే గెలిపించుకున్నారో ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా అహర్నిశలు కృషి చేస్తానన్నారు. హుజురాబాద్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గానికి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేలా కృషి చేస్తానన్నారు. ప్రభుత్వంలో లేనప్పటికీ హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు అన్నా అంటే నేనున్నానంటూ ప్రతి గడపకు తిరుగుతానని అన్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చిన ముందుండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం లేదని నాయకులు,కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దు అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల కోసం మీరు ఎలా కష్టపడ్డారు రాబోయే సర్పంచి మున్సిపల్ ఎన్నికల కోసం నేను కూడా అలానే కష్టపడి మీ అందరిని గెలిపించుకుంటానని హామీ ఇచ్చారు. తెలంగాణలో అధికారం ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలన్నారు. సంక్షేమ కార్యక్రమాలన్నీ వెంటనే అమలు చేయాలన్నారు. రైతులకు ఇస్తానన్న రైతుబంధుతో పాటు పండిన పంటకు బోనస్ వెంటనే రైతులకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, వైస్ చైర్పర్సన్ స్వప్న కోటి, బిఆర్ఎస్ నాయకులు పింగిలి రమేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొన్నం ప్రభాకర్‌ను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



**భీమదేవరపల్లి డిసెంబర్ 11 (ప్రజామంటలు):** సోమవారం మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి హుస్నాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొంది, మంత్రిగా వస్తున్న పొన్నంకు స్వాగతం పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్, రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంచడం శుభ పరిణామం అని అన్నారు. రాబోయే రోజుల్లో ఆరు గ్యారెంటీ లను పూర్తిగా అందిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. త్వరలో జరిగే గ్రామపంచాయతీ ఎలక్షన్లో అత్యధిక ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్పాల ప్రకాష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాడుగుల సంపత్ కుమార్, శ్రీపతి సంపత్ కుమార్, మంద సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందుర్తి గ్రామ వాసి సోన్నాయిల భరత్‌కి కాకతీయ మహానంది అవార్డు

**అభినందనలు తెలియజేసిన పలువురు నాయకులు**



**చిగురుమామిడి డిసెంబర్ 11 (ప్రజామంటలు):** గత కొన్ని సంవత్సరాలనుండి విలేకరుగనే కాక వివిధ సందర్భాలలో సామాజిక సేవ చేస్తూ విద్యార్థులకు, యువకులకు ప్రోత్సహమిస్తు ఎన్నో కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్న ఇందుర్తి గ్రామ యువకుడు సోన్నాయిల భరత్ కాకతీయ మహానంది పురస్కారానికి ఎన్నిక కావడం చాలా సంతోషమైన విషయం ఈ పురస్కారాన్ని అందిస్తున్న ఆయా సంస్థల పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ చిగురుమామిడి మండల కళాకారుల కమిటీ తరపున భరత్ కు శుభాకాంక్షలు తెలియజేస్తు ఇలాంటి మరెన్నో అవార్డులు పురస్కారాలు అందుకొని సమాజంలో మంచి గుర్తింపుతో ఇంకా గొప్ప స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాం... అని శ్రీరామోజు రాజ్ కుమార్ మండల కళాకారుల కమిటీ అధ్యక్షుడు అన్నారు... హైదరాబాద్ ఈస్ట్ ఆనంద్బాగ్లో నిర్వహించిన మహానంది పురస్కార మహోత్సవ కార్యక్రమం విస్డం ఛారిటీ వారి ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ జిల్లా ఎ.న్.ఎస్. ట్వంటీ ఫోర్ టివి వారు, సామాజిక, రాజకీయ, కళా సేవ రంగాలలో అందించినందుకుగాను, వారి యొక్క ఉత్తమ సేవలను గుర్తించి, వరంగల్ వారి సౌజన్యంతో కాకతీయ వైభవంతో మహానంది పురస్కారం, (గోల్డ్ ప్లేటెడ మహానంది) జాతీయ అవార్డ్ ను అందుకున్నారు..ఈ కార్యక్రమంలోట్వంటీ ఫోర్ టీవీ ఎండీ నాగరాజు, రవీంద్ర ఆచార్యులు, ఆమని, చింతపట్ల వెంకటచారి, డా. వనపర్తి పద్మవతి, రామకృష్ణ, రవి కాంత్, చింతల శ్రీనివాస్, కిరణ్, ఎస్ఎస్ ఆర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**శీతాకాలంలో వచ్చే చల్లని తరంగాల దృష్ట్యా వెల్ఫేర్ హాస్టళ్లలో ఉండే**

## విద్యార్థులకు కనీస సదుపాయాలు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**



**జగిత్యాల డిసెంబర్ 11 (ప్రజామంటలు):** శీతాకాలంలో వచ్చే చల్లని ఈదురుగాలులను దృష్టిలో ఉంచుకొని వెల్ఫేర్ హాస్టళ్ళలో ఉండే విద్యార్థులకు కనీస సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో శీతాకాలంలో వచ్చే కోల్డ్ వేవ్ పై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... వెల్ఫేర్ హాస్టల్ లో ఉండే పిల్లలకు చల్లని నీరు కు బదులు వేడి నీటిని ఇవ్వాలని, అలాగే బ్లాంకెట్లు, దుప్పట్లు, స్వెటర్లు ఉన్నాయో లేదో నిర్ధారించుకొని ఒకవేళ లేనట్లయితే వెంటనే పంపిణి చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏ ఏ వెల్ఫేర్ హాస్టళ్ళలో ఇప్పటివరకు ఎంతమంది పిల్లలకు పంపిణి చేయడం జరిగింది, ఇంకా ఎంతమందికి చేయాల్సి ఉందని, అలాగే కిటికీలు సరిగా ఉన్నాయా లేదా, విరిగిపోయి ఉన్నాయా అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాస్టళ్ళలో ఉండే పిల్లల అవసరాలు తెలుసుకునేందుకు వీలుగా అధికారులను కేటాయించాలని, వారు ఒకరోజు రాత్రి పిల్లలతో పాటు హాస్టల్ లో ఉండి పిల్లలకు కావలసిన వసతులు తెలుసుకొని వాటిని కల్పించే విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. అదే విధంగా ప్రతీ పిల్లల దగ్గర బ్లాంకెట్లు, దుప్పట్లు, స్వెటర్లు ఉన్నాయో తెలుసుకునేందుకు వీలుగా ఉదయం 8 గంటల లోపు వెళ్లి చెక్ చేయాలని, అలాగే వారు ఏమి తింటున్నారు, ఆహారం నాణ్యతను పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. వెల్ఫేర్ స్కూల్స్ లో చదివే పిల్లలు కొందరు మధ్యాహ్నం బయటకు వచ్చేస్తున్నారని, ఎందుకు వస్తున్నారు? వారికీ ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయా? లేదా చదువు సమస్య ఉన్నదా? ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బయోమెట్రిక్ విధానం ఉదయం మాత్రమే కాకుండా మధ్యాహ్నం కూడా ఏర్పాటు చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మినట్ టు మినట్ తమకు అప్ డేట్ రావాలని, బడ్జెట్ కి సంబంధించిన సమస్యలు ఏమైనా ఉండే తమను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డిఒలు, రాజేశ్వర్, మధు, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పేద యువతి పెళ్ళికి చేయూత నిచ్చిన

**జగిత్యాల భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి**



**జగిత్యాల డిసెంబర్ 11 (ప్రజామంటలు):** జగిత్యాలకు చెందిన "గాజుల వాణి-కీ.శే. శ్రీనివాస్" గార్ల కూతురు "రితిక" అనే పేద యువతి వివాహం నిశ్చయం అయ్యింది. కాని వారు ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉండి ఎటువంటి ఆధారం లేక పోవడం వలన వారి బంధువులు మన సత్యసాయి సంస్థ దృష్టికి తీసుకురావడం జరిగింది. అలాగే వీలైన సహాయం అర్థించడం జరిగింది. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి, జగిత్యాల ఆధ్వర్యంలో సంస్థ ద్వారా తక్షణమే స్పందించి వూటూరి బద్రీనాథ్ - అర్చన ల ఆర్థిక సహకారంతో అమ్మాయి వివాహంనకు కావలసిన ముఖ్య వస్తువులైన దాదాపు 12,000 రూపాయల విలువ గల బంగారు మంగళ సూత్రం, వెండి మెట్టెలు, పెళ్లి చీర, మంగళ హారతి సెట్, కన్యాదాన తాంబూలం మరియు చెంబు, స్టీల్ బిందె, ప్లేట్లు, గ్లాసులు తదితర వస్తు సామాగ్రిని, అలాగే 25కేజి ల బియ్యంను ఈ రోజు అందచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మీనారాయణ, వూటూరి నాగరాజు, ఎర్రోజుల రాజశేఖర్ మరియు మహిళా సభ్యులు జయశ్రీ, విజయ, భాగ్యలక్ష్మి, రజిత, లక్ష్మి, రమ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో పాడి ఆవు మృతి



**భీమదేవరపల్లి డిసెంబర్ 11 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూర్ చెరువు సమీపంలో విద్యుత్ షాక్ తో పాడి ఆవు మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే భీమదేవరపల్లి గ్రామానికి చెందిన వేముల ఐలయ్య అనే రైతుకు చెందిన పుంగనూరు జాతి ఆవు మేత మేస్తూ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వైరుకు తగిలి విద్యుత్ షాక్ తో మృతి చెందింది. సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వలన పాడావు మేత మేస్తూ ట్రాన్స్ఫార్మర్ వైరుకు, విద్యుత్ సరఫరా కావడంతో మృతి చెందినదని రైతుఆవేదన వ్యక్తం చేశాడు. పాడి ఆవు చనిపోవడానికి కారణం విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే మృతి చెందిందని దానికి నష్టపరిహారం కట్టించాలని ఆయన డిమాండ్ చేశారు. ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఎలాంటి ఫెన్సింగ్ లేక, కిందికి ఉండడంతో ఘటన జరిగినట్లు భావిస్తున్నారు. ఆవు విలువ 1.3 లక్షల రూపాయలు నష్టపోయినట్లు బాధిత రైతు విలపిస్తూ చెప్పాడు.



హైదరబాద్ లో జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జిల్లా జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ లు.

## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి



**భీమదేవరపల్లి డిసెంబర్ 11 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి సోమవారం సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత రేవంత్ రెడ్డిదేనని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సీఎం ఆధ్వర్యంలో అన్ని రంగాలలో తెలంగాణ పురోగతి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దానికి నిదర్శనం ప్రమాణ స్వీకారం చేసిన రెండో రోజే రెండు హామీలను అమలు చేయడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనం అని కొనియాడారు.



**కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జడ్పీ చైర్పర్సన్ దావ వసంత**

## బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



**జగిత్యాల డిసెంబర్ 11 (ప్రజామంటలు):** ఎన్నికల ప్రచారం సమయంలో మా ఉరుకి బస్సు రావడం లేదని జగిత్యాల నియోజకవర్గంలోని గుట్రాజ్ పల్లె మరియు ధర్మపురి నియోజకవర్గంలోని గంగాపూర్ గ్రామాలలో బస్సు సౌకర్యాన్ని పునః ప్రారంభించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

## మంత్రి పొన్నంకు ఘన స్వాగతం పలికిన మండల కాంగ్రెస్ నాయకులు



**భీమదేవరపల్లి డిసెంబర్ 11 (ప్రజామంటలు):** హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్ర మంత్రివర్గంలో రవాణా బీసీ సంక్షేమ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం హుస్నాబాద్ నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా పార్టీ నేతలు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. భీమదేవరపల్లి మండల అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు కేతిరి లక్ష్మారెడ్డి, పిడిశెట్టి కనకయ్య, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, డబ్బా శంకర్, మాడుగుల చింటు తదితరులు వున్నారు.



**సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారిని పరామర్శించిన జిల్లా జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత, సురేష్ లు**



హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలిచి, రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రిగా నియమితులైన తర్వాత పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డిని స్వగృహం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి దంపతులు పొన్నం ప్రభాకర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గాంధీ మెట్రో వద్ద గుర్తు తెలియని డెడ్ బాడీ



**సికింద్రాబాద్ డిసెంబర్ 11 (ప్రజామంటలు):** గాంధీ మెట్రో స్టేషన్ వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి డెడ్ బాడీని పోలీసులు గుర్తించారు. చిలకలగూడ ఎస్.ఐ. పి.కిషోర్ కథనం ప్రకారం పెట్రోలింగ్ చేస్తున్న పోలీసు సిబ్బంది గాంధీ మెట్రో స్టేషన్ ఫుట్ పాత్ పైన పడి ఉన్న దాదాపు 45-50 ఏండ్ల వయస్సు కలిగిన వ్యక్తి డెడ్ బాడీని గుర్తించారు. శవం వద్ద ఎలాంటి వివరాలు లభించకపోవడంతో డెడ్ బాడీని గాంధీ మార్చురీకి తరలించి కేసు నమోదు చేశారు. ఫొటోలోని వ్యక్తి ని గుర్తించినవారు తమను సంప్రదించాలని ఎస్.ఐ. విజ్ఞప్తి చేశారు.

prajamantalau daily pages (12-12)_times of varha main (13-2).qxd 12/12/2023 12:26 AM Page 6



# అర్హత వయసు కలిగిన ప్రతి ఒక్కరికి చోటు కల్పిస్తూ
# ఓటరు జాబితా తయారు చేయాలి

**రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్**







**జగిత్యాల డిసెంబర్ 11 (ప్రజామంటలు):** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి చోటు కల్పిస్తూ ఓటరు జాబితా పకడ్బందిగా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటరు ధృవీకరణ, ఓటరు జాబితా తయారీ వంటి పలు అంశాలపై ఆయన సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ ఓటర్ల నమోదుకు జనవరి 1, 2024 ప్రామాణికంగా తీసుకుని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు. ఓటరు జాబితా సవరణ 2024 కు ముందు పోలింగ్ కేంద్రంలో 1450 కంటే ఎక్కువ ఓటర్లు ఉండకుండా పోలింగ్ కేంద్రాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు జాబితాలో మరణించిన ఓటర్ల వివరాలు తొలగింపు, ఓటర్ల జాబితాలో ఉన్న లాజికల్ పొరపాట్లు, డెమోగ్రాఫికల్ పొరపాట్లను పూర్తి స్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వారీగా జాబితా, అడ్రస్‌ను, పోలింగ్ కేంద్రాల జి.ఐ.ఎస్. ద్వారా క్యాప్చరింగ్, ప్రత్యామ్నాయ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు జాబితా చేపట్టిన సమాచారాన్ని సంబంధిత అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. జనవరి 6, 2024న ముసాయదా ఓటరు జాబితా విడుదల చేసి, జనవరి 22, 2024 వరకు సదరు జాబితాపై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి, ఫిబ్రవరి 2, 2024 లోగా అభ్యంతరాలను, ఓటర్ క్లెయిమ్స్ ను పూర్తి స్థాయిలో పరిష్కరించి, ఫిబ్రవరి 8, 2024న తుది ఓటరు జాబితా రూపొందించాలని ఆయన స్పష్టం చేశారు. 18 సంవత్సరాలు నిండి నూతనంగా ఓటు హక్కు పొందుతున్న వారి జాబితా ప్రత్యేకంగా రూపొందించాలని, అదే సమయంలో వివిధ వయసులో గల వారి జాబితాను ప్రత్యేకంగా సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం ఓటరు జాబితా రూపకల్పన కీలక పాత్ర పోషిస్తుందని అర్హులైన వారందరికీ తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ . జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1, 2024 నాటికి 18 ఏళ్లు నిండిన వారు తమ పేరును ఓటరుగా ముందస్తుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అందుకు ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, దివాకర, కోరుట్ల ఆర్డీఓ రాజేశ్వర్, తహశీల్దార్లు కృష్ణ చైతన్య, వరదన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ గ్యారంటీలు అమలు చేస్తున్నందుకు

**పరిశ్రమ కూలీలకు అన్నదానం**

**అన్నదానం చేసిన కాంగ్రెస్ నేత ఏనుగుల రాజన్న**



**జగిత్యాల డిసెంబర్ 11 (ప్రజామంటలు):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారంటీలను అమలు చేసినందుకు సంతోషిస్తూ జగిత్యాల పట్టణానికి చెందిన కాంగ్రెసు నాయకుడు ఏనుగుల రాజన్న సోమవారం అన్నదానం చేశారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన రెండు రోజుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు చేశారని అందుకు కృతజ్ఞతగా జగిత్యాల పట్టణంలోని ఓ పరిశ్రమలో పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కార్మికులకు ఏనుగుల రాజన్న పుట్టినరోజు సందర్భంగా బిర్యానీతో కూడిన అన్నదానం చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా రాజన్నను జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్న కిషన్ రెడ్డి, కాంగ్రెసు నాయకులు గోళ్ల తిరుపతి, వంగల అమర్, మ్యాన మహేష్, గాదే శంకర్, చల్ల తిరుపతిలు అభినందించారు. కార్యక్రమంలో గంగం గంగారెడ్డి, కల్లెడ తిరుపతి, రాహుల్, ఆకాష్, బన్సీలాల్, బాబు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్ ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం



**వెల్గటూర్ డిసెంబర్ 11 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండల ఎంపీపీ కూనమల్ల లక్ష్మి పై అవిశ్వాస తీర్మానాన్ని జగిత్యాల ఆర్డీవో కు అందజేశారు. అవిశ్వాస తీర్మాన పత్రంపై మండలం లోని పదిమంది ఎంపీటీసీ సభ్యుల సంతకాలు చేశారు . ఈ సందర్భంగా ఎండపల్లి ఎంపీటీసీ ఎండీ బషీర్ మాట్లాడుతూ.... గ్రామాల్లోని అభివృద్ధి పనుల విషయంలో ప్రస్తుత ఎంపీపీ తీవ్ర జాప్యం చేశారని, తద్వారా ఎంపిటిసిలమైన మేము గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయలేకపోయామని తెలియజేస్తూ, ఆమె పరిపాలనపై విశ్వాసాన్ని కోల్పోయిన మేము ఆర్డీవో కార్యాలయంలో అవిశ్వాస తీర్మానం అందజేసినట్లు ఆయా గ్రామాల ఎంపిటిసి సభ్యులు పేర్కొన్నారు.

## నాసామి రంగా నుంచి పాట విడుదల







సంక్రాంతికి 'నా సామిరంగా' చిత్రంతో సందడి చేయబోతున్నారు నాగార్జున. విజయ్ బిన్నీ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఆషికా రంగనాథ్ కథానాయిక. పవన్ కుమార్ సమర్పణలో శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. ఆదివారం 'నా సామిరంగ' నుంచి 'ఎత్తుకెళ్లి పోవాలనిపిస్తుందే... రమణి ముద్దుల గుమ్మ నందనా' అంటూ సాగే తొలి గీతాన్ని చిత్రబృందం విడుదల చేసింది. చంద్రబోస్ సాహిత్యానికి ఎంఎం కీరవాణి స్వరాలు సమకూర్చారు. రామ్ మిరియాల ఆలపించారు. ప్రసన్నకుమార్ బెజవాడ ఈ చిత్రానికి కథ, మాటలు అందిస్తున్నారు.





## ఈ వారం చిన్న చిత్రాల హవా

**థియేటర్లలోకి వస్తున్న పలు సినిమాలు**

ఈ ఏడాది చివరికి చేరుకుంది. నెలాఖరులో పెద్ద 'సలార్' 'డంకీ' లాంటి చిత్రాల హవా ఉండడంతో చిన్న చిత్రాలు అన్ని ఈ వారం విడుదలకు వరుస కట్టాయి. ఈ వారం థియేటర్స్‌లో ప్రేక్షకుల ముందుకు వస్తున్న సినిమాల్లో జోరుగా హుషారుగా... ఒకటి. విరాజ్ అశ్విన్ హీరోగా అను ప్రసాద్ తెరకెక్కిస్తున్న చిత్రం 'జోరుగా హుషారుగా'. అను ప్రసాద్ దర్శకత్వంలో నిరీష్ తిరువిధుల నిర్మించారు. పూజిత పొన్నాడ కథానాయిక. 'బేబీ'తో పాపులర్ అయిన విరాజ్ నటిస్తున్న చిత్రమిది. పోస్టర్స్, ట్రైలర్స్ మెప్పించేలా ఉన్నాయి. ఈ నెల 15న విడుదల కానున్న ఈ చిత్రం చక్కని విజయం అందుకుంటుందని నమ్మకం వ్యక్తం చేశారు. ఇకపోతే 'పిండం' చిత్రంతో ప్రేక్షకుల్ని భయపెట్టేందుకు సిద్ధమవుతున్నారు హీరో శ్రీరామ్. సాయికిరణ్ దైదా తెరకెక్కించిన ఈ చిత్రానకి యశ్వంత్ దగ్గుమాటి నిర్మాత. ఈ నెల 15న థియేటర్లలోకి వస్తోంది.. 'మరణం అనేది నిజంగానే అంతమా? మరణించిన తర్వాత ఏం జరుగుతుంది అనేది ఎవరైనా చెప్పగలరా? కోరికలు తీరని వారి ఆత్మలు ఈ భూమ్మీద నిలిచిపోతాయా? ఆ ఆత్మలు నిజంగానే మనకు హాని చేయగలవా? అన్న అంశాలతో సస్పెన్స థ్రిల్లర్‌గా ఈ చిత్రం రాబోతోంది. ఈశ్వరీరావు, అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. హారర్ 'కలశ'..భానుశ్రీ, సోనాక్షి వర్మ, అనురాగ్ కీలక పాత్రల్లో కొండా రాంబాబు తెరకెక్కించిన చిత్రం 'కలశ'. రాజేశ్వరి చంద్రజ వాడపల్లి నిర్మించారు. అన్ని డిసెంబరు 15న థియేటర్లలోకి రానుంది. ఇటీవల విడుదల చేసిన ట్రైలర్‌కు అనూహ్య స్పందన వచ్చింది.

తికమక తాండ ..కవలలు హరికృష్ణ, రామకృష్ణ కథానాయకులుగా నటించిన చిత్రం 'తికమక తాండ'. యాని, రేఖ నిరోష కథానాయికలు. వెంకట్ దర్శకత్వం వహిస్తున్నారు. తిరుపతి శ్రీనివాసరావు నిర్మాత. ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకు రానుందీ చిత్రం. 'ఒక ఊరి నేపథ్యంలో సాగే కథ ఇది. తికమక తాండా అని ఆ ఊరిని ఎందుకన్నారనేది తెరపైనే చూడాలి' చిత్ర బృందం చెబుతోంది.క్యూబా పోరాటయోధుడు చేగువేరా జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిన చిత్రం 'చే'. లాంగ్ లైవ్ అనేది ట్యాగ్ లైన్. నవ ఉదయం సమర్పణలో నేచర్ ఆర్ట్స్ బ్యానర్‌పై బి.ఆర్ సభావత నాయక్ టైటిల్ రోల్ పోషిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. సూర్య, బాబు, దేవేంద్ర సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ 15న ఈ చిత్రం విడుదల కానుంది.

## డెవిల్ ఫస్ట్ లుక్ విడుదల




నందమూరి కల్యాణ్‌రామ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డెవిల్. ది బ్రిటిష్ సీక్రెట్ ఏజెంట్ అనేది ఉపశీర్షిక. ఈ చిత్రానికి అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తుండగా.. స్పై థ్రిల్లర్‌గా ఈ సినిమా తెరకెక్కుతుంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి లాంఛ్ చేసిన కల్యాణ్‌రామ్, మాళవిక నాయర్, ఎల్నాజ్ నొరౌజీ ఫస్ట్ లుక్ పోస్టర్‌లతో పాటు డెవిల్ టీజర్.. నెట్టింట వైరల్ అవుతున్నాయి. అయితే ఈ మూవీ నుంచి కొన్నాళ్లుగా ఎలాంటి అప్‌డేట్స్ రాలేదు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన కొత్త న్యూస్ ఎప్పుడొస్తుందా అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం నయా అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ మూవీ ట్రైలర్‌కు సంబంధించి మేకర్స్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ ట్రైలర్‌ను డిసెంబర్ 12న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా తెలిపింది. ఇక ఈ సినిమాను డిసెంబర్ 29న పాన్ ఇండియా లెవల్లో విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. దేశ ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా డెవిల్ ముసుగేసుకుని బ్రిటీషర్ల కోసం కళ్యాణ్‌రామ్ ఎందుకు పని చేశాడనే కాన్సెప్ట్‌తో పీరియాడిక్ స్పై థ్రిల్లర్‌గా ఈ సినిమా తెరకెక్కుతున్నట్లు తెలుస్తుంది. లుక్స్ పరంగా కళ్యాణ్ రామ్ కూడా ఈ సినిమాలో చాలా బాగున్నాడు. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా ఈ సినిమాను నిర్మిస్తున్నాడు.

## పిండం సినిమాకుఎ సర్టిఫికెట్




ఒకరికి ఒకరు ఫేమ్ శ్రీరామ్ నటిస్తున్న తాజా చిత్రం 'పిండం'. 'ది స్కేరియస్ట్ ఫిల్మ్' అనేది ఉప శీర్షిక. కుశీ రవి హీరోయిన్‌గా నటిస్తుండగా.. సాయికిరణ్ దైదా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక సాయికిరణ్‌కు ఇదే మొదటి మూవీ. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్, ట్రైలర్‌లు విడుదల చేయగా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమా సెన్సార్ కంప్లీట్ చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ మూవీకి 'ఎ' సర్టిఫికెట్ ఇచ్చింది. ఈ విషయాన్ని చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా వెల్లడిస్తూ.. ఈ సినిమాను గర్భిణీ స్త్రీలు చూడవద్దని సెన్సార్ బోర్డు హెచ్చరిక జారీచేసినట్లు తెలిపింది.


## హాయ్ నాన్న మనసుకు హత్తుకునేలా ఉంది

**నానికి అభినందనలు తెలిపిన పుష్ప**




నాని హీరోగా నటించిన 'హాయ్ నాన్న' చిత్రంపై అల్లు అర్జున్ ప్రశంసల వర్షం కురిపించారు. మధురమైన చిత్రమని, మనసుకు హత్తుకుందని ఆయన కొనియాడారు. నాని, మృణాల్ ఠాకూర్ జంటగా శౌర్యువ్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రాన్ని ఆయన వీక్షించారు. ఈ మేరకు చిత్ర బృందాన్ని ప్రశంసిస్తూ సినిమాకు రివ్యూ ఇచ్చారు. 'సోదరుడు నాని నటన అద్భుతం. ఆకర్షణీయమైన స్క్రిప్టు వెలుగులోకి తెచ్చినందుకు టీమ్ మీద మరింత రెస్పెక్ట్ పెరిగింది. మృణాల్ నటన మనసుకు హత్తుకుంది. ఆ పాత్ర ఆమెకు లాగే బ్యూటిఫుల్‌గా ఉంది. మై డార్లింగ బేబీ కియారా.. నీ క్యూట్‌నెస్‌తో మనసుల్ని కరిగించేశావు. ఇక చాలు స్కూల్‌కి వెళ్లిపో. మిగిలిన ఆర్టిస్ట్‌లు కూడా ఎక్కడా పేరు పెట్టడానికి లేకుండా తమ ప్రతిభను చూపించారు. సాంకేతిక నిపుణుల అద్భుతమైన పని తెరపై కనిపిస్తోంది. ముఖ్యంగా కెమెరామెన సాను జాన వర్గీస్, సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వాహబ్ గొప్ప టెక్నీషియన్స అని నిరూపించుకున్నారు. ఇక దర్శకుడు శౌర్యువ్ తొలి చిత్రంతోనే అందరినీ ఆకట్టుకున్నారు. ఎన్నో హృదయాలను హత్తుకునేలా, కంట తడి పెట్టేలా సన్నివేశాలను క్రియేట్ చేశారు. సీన్స్ ప్రజంటేషన్ చాలా బావుంది. ప్రతి సన్నివేశాన్ని చాలా మెచూర్డ్‌గా చిత్రీకరించారు, అద్భుతమైన స్క్రిప్టు ఎంకరేజ్ ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన నిర్మాతలకు అభినందనలు. 'హాయ్ నాన్న' చిత్రం తండ్రులనే కాకుండా ప్రతి కుటుంబ సభ్యుడి హృదయాన్ని హత్తుకుంటుంది' అని అల్లు అర్జున్ ట్వీట్‌లో పేర్కొన్నారు. బన్నీ చేసిన ట్వీట్‌కు నాని స్పందించారు. 'అర్హా తండ్రి ఆమోదించారు. మంచి సినిమా కోసం మీరు ఎప్పుడూ నిలబడతారు. థ్యాంక్యూ సో మచ్ బన్నీ' అని ట్వీట్‌కు రిప్లై ఇచ్చారు నాని.

## తుది దశకు గుంటూరు కారం షూటింగ్



మహేష్ బాబు, శ్రీలీల జంటగా నటిస్తున్న 'గుంటూరు కారం' సినిమా తుది దశకు చేరుకుంది. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఈనెల 25లోపు మొత్తం పూర్తవుతుందని యూనిట్ సభ్యుల టాక్. కేరళకి వెళ్లి తీయాల్సిన పాటని హైదరాబాదులో తీసేసారు అని తెలిసింది. కేరళలో వరదలు, లైటింగ్ కూడా అనుకున్నవిధంగా లేకపోవటంతో ఆ పాటని హైదరాబాదులో పూర్తి చేసినట్టుగా తెలుస్తోంది. ఇది మాంటేజ్ పాట అని, ఇది ఇక్కడ హైదరాబాదులో పూర్తి చేసారని తెలిసింది. ఇక మిగతా పాటలని కూడా హైదరాబాదులోనే తీయనున్నట్టుగా కూడా తెలిసింది. ఒకటి శ్రీలీల, మహేష్ బాబు ల మీద ఉంటుందని, ఈ పాట కోసం ఒక ప్రత్యేక సెట్ కూడా తయారయిందని తెలిసింది. ఈ సినిమాలో మహేష్ బాబు పాత్ర పేరు రమణ అని కూడా ఒక చిన్న లీక్ బయటకి వచ్చింది. అలాగే ఇంకో మాస్ పాట కూడా ఉండబోతోందని, ఇది కూడా హైదరాబాదులో తీస్తారు అని తెలిసింది. ఇక మహేష్ బాబు, ప్రకాష్ రాజ్ మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాలో హైలైట్ గా వుంటాయని అంటున్నారు. వాళ్ళిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలన్నీ చాలా ఇంటెన్సిటీ తో వుంటాయని తెలుస్తోంది. మహేష్ బాబు ఈ సినిమాకి డబ్బింగ్ కూడా మొదలుపెట్టేశారు అని కూడా తెలుస్తోంది. అన్నీ ఈ నెల 25లోగా పూర్తి చేసెయ్యాలన్న దృఢ సంకల్పంతో మొత్తం యూనిట్ వున్నారని తెలుస్తోంది. జనవరి 5 నుండి ప్రచారాలు కూడా మొదలుపెడతారని తెలుస్తోంది. ఈ సినిమా హారిక అండ్ హాసిని క్రియేషన్స్ నిర్మిస్తోంది.

prajamantalau daily pages (12-12)_times of varha main (13-2).qxd 12/12/2023 12:26 AM Page 7



# రెండో టీ20 మ్యాచ్ కూడా సందేహమే!




భారత క్రికెట్ జట్టు దక్షిణాఫ్రికా పర్యటన ఆశించిన స్థాయిలో ప్రారంభం కాలేదు. దక్షిణాఫ్రికా-భారత్‌ల మధ్య దర్బన్‌లోని కింగ్స్‌మీడ్ స్టేడియంలో జరగాల్సిన తొలి టీ20 మ్యాచ్ వర్షం కారణంగా ఒక్క బంతి కూడా వేయకుండానే రద్దయింది. ఇప్పుడు రెండో మ్యాచ్‌కి ఇరు జట్లు సిద్ధమయ్యాయి. భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య డిసెంబర్ 12వ తేదీ మంగళవారం గెబారాలోని సెయింట్ జార్జ్ పార్క్ వేదికగా రెండో టీ20 మ్యాచ్ జరగనుంది. అయితే ఈ మ్యాచ్ కూడా జరగడం అనుమానమేనని తెలుస్తోంది. టాస్ కుదరకపోవడంతో దర్బన్‌లో జరగాల్సిన మ్యాచ్‌ను రద్దు చేశారు. ఇది అభిమానులను నిరాశకు గురి చేసింది. ఇప్పుడు మంగళవారం జరగనున్న రెండో టీ20కి కూడా వర్షం అంతరాయం కలుగుతుందని సమాచారం. భారత్-ఆఫ్రికా రెండో టీ20 మ్యాచ్ రోజు. వర్షం పడే అవకాశం 45 శాతం ఉంది. అయితే, మరికొద్ది నెలల్లో టీ20 ప్రపంచకప్ రానున్న నేపథ్యంలో ఆటగాళ్లకు ఇది పెద్ద దెబ్బగా మారనుంది. భారతదేశం దక్షిణాఫ్రికా 2వ మ్యాచ్ స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం కానుంది. డిస్నీ హాట్‌స్టార్ మ్యాచ్‌లను ఆన్‌లైన్‌లో ఉచితంగా చూడొచ్చు. భారత్ వర్సెస్ సౌతాఫ్రికా రెండో టీ20 మ్యాచ్ భారత కాలమాణం ప్రకారంర రాత్రి 8:30 గంటలకు ప్రారంభం కానుంది. రెండు టీ20 మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉన్నందున రెండు మ్యాచ్‌లు గెలిచిన జట్టు సిరీస్‌ను కైవసం చేసుకుంటుంది.

### భారత టీ20 జట్టు:

యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రింకూ సింగ్, శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), జితేష్ శర్మ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్). వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, ముఖేష్ కుమార్.

ఇప్పటివరకు, దక్షిణాఫ్రికా మరియు భారతదేశం మధ్య 25 20 అంతర్జాతీయ మ్యాచ్‌లు జరిగాయి, వీటిలో టీం ఇండియా 13 మరియు దక్షిణాఫ్రికా 10 గెలిచాయి, 2 మ్యాచ్‌లు ఫలితం లేకుండానే ఉన్నాయి. దక్షిణాఫ్రికా మైదానంలో ఇరు జట్ల మధ్య 8 మ్యాచ్‌లు జరగగా, అందులో భారత జట్టు 5, ప్రొటీస్ 2 మ్యాచ్‌లు గెలిచాయి. గతేడాది ప్రొటీస్ గడ్డపై జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను భారత్ 2-1 తేడాతో కైవసం చేసుకుంది.

# వివాహబంధంతో ఒక్కటై ఆరేళ్లు పూర్తయ్యాయి



చాలా మంది సెలబ్రిటీల మాదిరే.. టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ, బాలీవుడ్ హీరోయిన్ అనుష్క శర్మల ప్రేమ బంధం కూడా మూణ్ణాళ్ల ముచ్చటగానే మిగిలిపోతుందంటూ సోషల్ మీడియాలో ఎన్నో వదంతులు వచ్చాయి. వాటన్నింటిని పటాపంచలు చేస్తూ.. తమ ప్రేమ బంధాన్ని విరుష్క జోడి పెళ్లి పీటలు వరకు తీసుకెళ్లారు. కోహ్లీ-అనుష్కలు వివాహబంధంతో ఒక్కటై ఆరేళ్లు పూర్తయ్యాయి. దీంతో సోషల్ మీడియాలో ఈ జంటకు శు భాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. దాంతో విరుష్క ట్రెండింగ్‌లోకి వచ్చింది. 2013లో ఓ షాంపు యాడ్ కోసం చేసిన చిత్రీకరణలో విరాట్ కోహ్లీ, అనుష్క శర్మలు మొదటిసారి కలుసుకున్నారు. ఇద్దరు చిత్రీకరణలో స్నేహితులుగా మారారు. ఆ తర్వాత వీరి స్నేహం కాస్తా ప్రేమగా మారింది. విరుష్క జోడి కొన్నేళ్లు ప్రేమాయణం సాగించారు. ఇరు కుటుంబాల పెద్దలు పెళ్లికి అంగీకరించడంతో.. 2017 డిసెంబర్ 11న ఇటలీలో అతికొద్దిమంది బంధుమిత్రుల సమక్షంలో వివాహబంధంలోకి అడుగుపెట్టారు. వీరి ప్రేమబంధానికి గుర్తింపుగా 'వామిక' అనే కూతురు ఉంది. ప్రస్తుతం అనుష్క గర్భవతి. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ అనంతరం విరాట్ కోహ్లీ విశ్రాంతి తీసుకుంటున్నాడు. దక్షిణాఫ్రికా టెస్టు సిరీస్ ద్వారా తిరిగి భారత జట్టులోకి అడుగుపెట్టనున్నాడు. దక్షిణాఫ్రికా సిరీస్ తర్వాత ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్, ఆపై ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024లో కోహ్లీ ఆడనున్నాడు. ప్రపంచకప్ 2023లో విరాట్ పరుగుల వరద పారించిన విషయం తెలిసిందే. మరోవైపు పెళ్లి అనంతరం అనుష్క శర్మ సినిమాలకు దూరంగా ఉంటూ.. కుటుంబంతో గడుపుతున్నారు.

# పింక్ బాల్ టెస్టుల నిర్వహణపై బీసీసీఐ అనాసక్తి

ఇకపై భారత్‌లో డే-నైట్ టెస్టు మ్యాచ్‌లు జరగడం అనుమానమే. పింక్ బాల్‌తో డే-నైట్ టెస్ట్ మ్యాచ్ ఆడడం మనకు తెలిసిందే. ఇకపై ఈ మ్యాచ్‌లను భారత మైదానంలో నిర్వహణపై భారత క్రికెట్ నియంత్రణ మండలి కీలక నిర్ణయం తీసుకున్నట్లు వస్తున్నాయి. %దీజజ×% ఇకపై డొమెస్టిక్ సీజన్‌లో పురుషుల క్రికెట్ లేదా మహిళల ఈవెంట్‌లలో డే-నైట్ టెస్ట్ మ్యాచ్‌ను నిర్వహించదు. పింక్ బాల్ టెస్టుల నిర్వహణపై బీసీసీఐ ఆసక్తి చూపడం లేదని చెబుతున్నారు. నివేదిక ప్రకారం, బీసీసీఐ సెక్రటరీ జైషా విలేకరులతో మాట్లాడుతూ పింక్ బాల్ టెస్ట్‌పై భారత బోర్డు ఆసక్తి చూపడం లేదని, ఇది 4 లేదా 5 రోజులకు బదులుగా 2 నుంచి 3 రోజుల్లో ముగుస్తుందని చెప్పుకొచ్చారు. పింక్ బాల్ టెస్టును ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీసీసీఐ అన్ని విధాలా కృషి చేసిందని జైషా అన్నారు. ఇప్పటివరకు గులాబీ బంతితో ఆడిన టెస్టులన్నీ కేవలం 2-3 రోజుల్లోనే ముగిశాయి. ప్రజలు 4 నుంచి 5 రోజుల పాటు టెస్ట్ మ్యాచ్‌లను చూడటానికి ఇష్టపడతారు. కానీ, అది త్వరగా ముగుస్తుంది. దీంతో భారత్‌లో దీన్ని నిలిపివేయాలని బీసీసీఐ నిర్ణయించినట్లు తెలుస్తోంది. పింక్ బాల్ టెస్ట్ చివరిగా ఆస్ట్రేలియాలో నిర్వహించారు. ఆ తర్వాత మరే ఇతర దేశం దీనికి ఆతిథ్యం ఇవ్వలేదు. టీమ్ ఇండియా ఇప్పటివరకు 4 పింక్ బాల్ టెస్టులు ఆడగా, 3 గెలిచింది. ఒక మ్యాచ్‌లో ఓడిపోయింది. బెంగళూరు ఎం. చిన్నస్వామి స్టేడియంలో శ్రీలంకతో భారత్ చివరి పింక్ బాల్ టెస్ట్ మ్యాచ్ ఆడింది. అది కూడా 3 రోజుల్లో ముగిసింది. భారత మహిళల క్రికెట్ జట్టు 2021లో ఆస్ట్రేలియాతో ఇప్పటివరకు ఒకే ఒక్క పింక్ బాల్ టెస్టు ఆడింది. క్వీన్స్‌లాండ్‌లో జరిగిన టెస్టు డ్రాగా ముగిసింది. బీసీసీఐ సెక్రటరీ చేసిన ఈ ప్రకటన తర్వాత టీమ్‌ఇండియా పింక్ బాల్‌తో టెస్టు మ్యాచ్ ఆడడం అనుమానంగా మారింది. ప్రస్తుతం భారత పురుషుల జట్టు దక్షిణాఫ్రికా పర్యటనలో ఉంది. అక్కడ డిసెంబర్ 26 నుంచి 2 టెస్టుల సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ రెండు టెస్టులు ఎర్ర బంతితో నిర్వహించనున్నారు.



## పీక్స్‌కు చేరిన పాక్ ఆటగాడి సెలబ్రేషన్స్

భారత్ వర్సెస్ పాకిస్థాన్ క్రికెట్ పోటీ ఏ స్థాయిలో ఆడినా ఎప్పుడూ ఉత్కంఠగా ఉంటుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఆదివారం జరిగిన అండర్-19 ఆసియా కప్ 2023 మ్యాచ్‌లో ఇరుజట్లు తలపడ్డాయి. అండర్-19 ఆసియా కప్ ఐదవ మ్యాచ్ దుబాయ్‌లో జరిగింది. ఇందులో పాకిస్థాన్ 8 వికెట్ల తేడాతో భారత్ ని ఓడించింది. ఈ టోర్నీలో టీమిండియాకు ఇదే తొలి ఓటమి. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఉదయ్ సహారన్ సారథ్యంలోని భారత జట్టుకు శుభారంభం లభించలేదు. దీంతో ఆ జట్టు స్కోరు 46 వద్ద రెండు వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత ఆదర్శ్ సింగ్ (62), సహారన్ (60), సచిన్ దాస్ (58) అర్ధ సెంచరీలతో భారత్ 9 వికెట్ల నష్టానికి 259 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ 47 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. పాక్ తరపున అజాన్ అవైస్ అద్భుత సెంచరీ ఆడాడు. అతను 130 బంతుల్లో పది ఫోర్లతో అజేయంగా 105 పరుగులు చేశాడు. భారత్‌పై పాకిస్థాన్ అద్భుత విజయంపై ట్విట్టర్‌లో విపరీతమైన స్పందన వస్తోంది. అయితే, ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ పేసర్ మహ్మద్ జీషాన్ దూకుడైన సెలబ్రేషన్స్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరలవుతోంది. పాక్ వికెట్ కీపర్ సాద్ బేగ్ చేతుల్లోకి బంతి చేరడంతో భారత బ్యాటర్ రుద్ర పటేల్ పెవిలియన్ చేరాల్సి వచ్చింది. పాకిస్తాన్ పేసర్ ఈ వికెట్‌తో చాలా ఉప్పొంగిపోయాడు. అయితే, అతని భావోద్వేగంతో సెలబ్రేషన్స్ పీక్స్‌కి చేరాయి. 12వ ఓవర్లో ఈ ఘటన చోటుచేసుకుంది. రుద్ర కవర్స్ ద్వారా బంతిని కొట్టాలని చూశాడు. కానీ భారత స్టార్ బ్యాట్‌ను ముద్దాడిన తర్వాత బంతి వికెట్ కీపర్ చేతుల్లోకి చేరింది.




పాకిస్థాన్ 19 ప్లేయింగ్ : షామిల్ హుస్సేన్, షాజైబ్ ఖాన్, అజాన్ అవైస్, సాద్ బేగ్(కీపర్/కెప్టెన్), మహ్మద్ జీషన్, మహ్మద్ రియాజుల్లా, తయ్యబ్ ఆరిఫ్, అరాఫత్ మిన్హాస్, అలీ అస్ఫంద్, అమీర్ హసన్, ఉబైద్ షా.

ఇండియా 19 ప్లేయింగ్ : ఆదర్శ్ సింగ్, అర్షిన్ కులకర్ణి, రుద్ర పటేల్, ఉదయ్ సహారన్ (కెప్టెన్), ముషీర్ ఖాన్, సచిన్ దాస్, అరవెల్లి అవనీష్ (కీపర్), సౌమీ పాండే, మురుగన్ అభిషేక్, రాజ్ లింబాని , నమన్ తివారీ.

## కవర్స్ కొనేంత డబ్బు దక్షిణాఫ్రికా వద్ద లేదా?

భారత్, దక్షిణాఫ్రికా మధ్య ఆదివారం జరగాల్సిన తొలి టీ20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. దర్బన్‌లో వర్షం ఎంతకీ తగ్గకపోవడంతో టాస్ వేయడం కూడా సాధ్యం కాలేదు. ఒక్క బంతి కూడా పడకపోవడంతో దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డుపై భారత మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ మండిపడ్డారు. మైదానం మొత్తాన్ని కప్పి ఉంచే కవర్స్ కొనేంత డబ్బు కూడా దక్షిణాఫ్రికా వద్ద లేదా? అని విమర్శించారు. మైదానాన్ని కవర్స్‌తో కప్పి ఉంచలేనందుకే వన్డే ప్రపంచకప్ 2019లో ఎన్నో మ్యాచ్‌లు రద్దు అయ్యాయని గుర్తు చేశారు.స్టార్ స్పోర్ట్స్‌లో సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ%ొా% 'మైదానం మొత్తం కవర్స్ కప్పి ఉంచకపోతే.. వర్షం ఆగిన తర్వాత కూడా మ్యాచ్ ఆరంభానికి ఇంకో గంట ఎదురుచూడాల్సి ఉంటుంది. మరోసారి వర్షం కురిస్తే మ్యాచ్ కొనసాగదు. ఈ విషయం అందరికీ తెలుసు. అన్ని క్రికెట్ బోర్డులకు చాలా డబ్బు వస్తోంది. అన్ని క్రికెట్ బోర్డుల దగ్గర పుష్కలంగా డబ్బులు ఉన్నాయి. డబ్బులు లేవని చెబితే అబద్ధం చెబుతున్నట్లే. బీసీసీఐ దగ్గర ఉన్నంత డబ్బు దక్షిణాఫ్రికా బోర్డు వద్ద లేకపోవచ్చు. కానీ మైదానంను కప్పి ఉంచే కవర్స్‌ను కొనేంత డబ్బు ఉంటుంది' అని అన్నారు. 2019 ప్రపంచకప్‌లో ఇంగ్లండ్‌లో వాతావరణం అందరినీ నిరాశపరిచిందని బ్యాటింగ్ ఐకాన్ సునీల్ గవాస్కర్ గుర్తుచేశారు. 'మైదానంను కవర్స్‌తో కప్పి ఉంచలేనందుకే ప్రపంచకప్ 2019లో ఎన్నో మ్యాచ్‌లు రద్దు అయ్యాయి. వర్షం ఆగినా అవుట్ ఫీల్డ్ తడిగా ఉండడంతో చాలా జట్లు పాయింట్లు కోల్పోయాయి. పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లతో శ్రీలంక ఆడాల్సిన మ్యాచ్‌లు వర్షం కారణంగా టాస్ పడకుండానే రద్దు చేయబడ్డాయి. వెస్టిండీస్‌తో దక్షిణాఫ్రికా తలపడినా ఫలితం రాలేదు. ఈడెన్ గార్డెన్స్ మైదానం మొత్తాన్ని కవర్స్‌తో కప్పి ఉంచుతారు. మ్యాచ్ జరిగేలా సిబ్బంది ఏర్పాట్లు చేస్తారు. ఈడెన్ మైదానాన్ని గొప్పగా చేయడానికి సౌరవ్ గంగూలీ కారణం' అని గవాస్కర్ పేర్కొన్నారు.

# రోహిత్ గాయం మానేదెన్నడో?




కొన్ని గాయాలు త్వరగా నయం అవుతాయి. మరికొన్ని ఎక్కువ కాలం మానకుండా ఇబ్బంది పెడుతుంటాయి. టీమ్ ఇండియాకు తగిలిన గాయం అంత తేలికగా మానడం లేదు. 2023 సంవత్సరంలో భారత క్రికెట్ జట్టుకు చాలా దెబ్బలే తగిలాయి. ముఖ్యంగా ఈ సంవత్సరం %ాణ×% ప్రపంచకప్ ఫైనల్‌లో ఓటమికి సంబంధం ఉంది. భారత జట్టు ఏడాది పొడవునా మెరుగైన క్రికెట్‌ను ప్రదర్శించిందనడంలో సందేహం లేదు. కానీ, ప్రపంచకప్ సమయానికి వచ్చేసరికి పరాభవాలతో ఫ్యాన్స్‌ను తీవ్రంగా నిరాశపరుస్తూనే ఉంటుంది. ఆ క్షణం గురించి ఆలోచిస్తే, భారత క్రికెటర్లు కూడా ప్రపంచ ఛాంపియన్‌లుగా మారనప్పుడు, ఏడాది పొడవునా మెరుగైన క్రికెట్ ఆడటం వల్ల ప్రయోజనం ఏమిటని తమను తాము ప్రశ్నించుకుంటారు. ఐసీసీ వన్డే ప్రపంచకప్‌లో అజేయంగా నిలిచి టీం ఇండియా ఫైనల్స్‌కు చేరుకుంది. ప్రపంచకప్ ట్రోఫీని చేజిక్కించుకుంటారని అందరూ భావించారు. ఆస్ట్రేలియా లాంటి టోర్నీ చరిత్రలో అత్యంత విజయవంతమైన జట్టులో కూడా భారత ఆటగాళ్ల భయం కనిపించింది. కానీ, టోర్నీ అంతటా చూపిన ఆకర్షణీయ ప్రదర్శనను ఫైనల్‌లో భారత్ నిలబెట్టుకోలేకపోయింది. ఫలితంగా ఆస్ట్రేలియా మరోసారి ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించేందుకు మార్గం సుగమమైంది. ఈ భారీ ఓటమి బాధను భరించడం అంత సులువు కాదు. భారత ఆటగాళ్ల ముఖాల్లో ఇది స్పష్టంగా కనిపించింది. ఈ నొప్పి ముఖ్యంగా ఆటగాళ్లకు మరింత బాధాకరంగా ఉంది. వారి కెరీర్‌లో ఇది చివరి ప్రపంచ కప్ కావచ్చు. వచ్చే ప్రపంచకప్‌లో ఆడని ఆటగాళ్ల గురించి మాట్లాడితే.. వయస్సు మాత్రమే కాదు, ఫిట్‌నెస్ కూడా ఇక్కడ పెద్ద అంశంగా మారింది. ఇటు వంటి ఆటగాళ్లలో అతిపెద్ద పేరు కెప్టెన్ రోహిత్ శర్మ. తన కెప్టెన్సీలో ఈసారి భారత్‌ను ప్రపంచ ఛాంపియన్‌గా మార్చే సువర్ణావ కాశాన్ని కలిగి ఉన్నాడు. కానీ, అలా చేయలేకపో యినందుకు బాధపడతాడనడంలో ఎలాంటి సం దేహం లేదు. తదుపరి వన్డే ప్రపంచ కప్‌లో కూడా విరాట్ కనిపిస్తాడా లేదా అనేది చెప్పడం కష్టం. అతను 2011లో ప్రపంచకప్ గెలిచిన టీమ్ ఇండియాలో సభ్యుడిగా నిలిచాడు. వీరే కాకుండా షమీ, బుమ్రా ఆడతారా లేదా అనేది వారు ఎంత ఫిట్‌గా ఉన్నారనే దానిపై ఆధారపడి ఉంటుంది. ఎందుకంటే వారిద్దరూ నిరంతరం గాయాలతో పోరాడుతున్నారు. రవీంద్ర జడేజా ఆడుతూనే ఉంటే మళ్లీ ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకోగలడా?

## బెయిల్స్ మాత్రం ఎగరలేదు



ఫాస్ట్ బౌలర్ విసిరిన అద్భుతమైన బాల్‌కు మిడిల్ స్టంప్ కిందపడింది. బ్యాట్స్‌మెన్ కూడా క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఇది గమనించిన బ్యాటర్ కూడా ఔట్ అని భావించి, ఫీల్డ్ వదిలి వెళ్లబో యేందుకు సిద్ధమయ్యాడు. అయితే అంపైర్ నాటౌట్ అని ప్రకటించడంతో అంతా షాక్ అయ్యారు. ఇలాంటి వింత నిర్ణయానికి ఆస్ట్రేలి యాలో జరిగిన ఓ క్లబ్ మ్యాచ్ సాక్షిగా నిలిచిం ది. మెల్‌బోర్న్ క్లబ్ క్రికెట్‌లో జరిగిన ఓ మ్యాచ్‌లో బ్యాటర్ క్లీన్ బౌలింగ్ చేశాడు. అంతే ఆ బంతి నో బాల్ కానేకాదు. అయినా, బ్యాటర్ ను నాటౌట్‌గా ప్రకటించడంతో ఎవరికీ ఏం అర్థం కాలేదు. అసలేం జరిగిందో ఇప్పుడు తెలుసుకుందాం.. ఇక్కడ మిడిల్ స్టంప్ చూస్తే అసలు విషయం అర్థమవుతుంది. బాల్ చాలా అద్భుతంగా ఉంది. అయితే, ఆ బాల్ మిడిల్ స్టంప్‌ను తాకింది. దీంతో మిడిల్ వికెట్ పడిపోయింది. అయితే, ఇక్కడే ఉంది అసలు విషయం. మిడిల్ వికెట్ పడిపోయింది. కానీ, స్టంప్స్ మాత్రం అలాగే ఉండిపోయాయి. దీంతో అంపైర్ నాటౌట్‌గా ప్రకటించాడు. ఈ మేరకే ఐసీసీ నిబంధనల ప్రకారం అంపైర్ ట్విస్ట్ ఇచ్చాడు. ఐసీసీ నిబంధనల ప్రకారం, బౌల్డ్ అవుట్‌గా నిర్ణయించబడాలంటే బంతులు స్టంప్స్‌ను కింద పడేయాల్సి ఉంటుంది. అయితే ఈ మ్యాచ్‌లో మిడిల్ స్టంప్ కింద పడినా.. బెయిల్స్ మాత్రం ఎగరలేదు. దీంతో ఫీల్డ్ అంపైర్ నాటౌట్ అని నిర్ధారణకు వచ్చారు. ఇప్పుడు బౌల్డ్ చేసిన నాటౌట్ ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అంతకుముందు, 2019 వన్డే ప్రపంచకప్ సమయంలో, జింగ్ బేల్స్ చాలా చర్చనీయాంశమైంది. ఐసీసీ అందించిన లైటింగ్ బేల్స్ బౌల్డ్ అయినప్పటికీ పడకపోవడమే సర్వత్రా ఆగ్రహానికి కారణంగా నిలిచింది. ముఖ్యంగా 2019 వన్డే ప్రపంచకప్‌లో బౌల్డ్ అయినప్పటికీ, బెయిల్స్ పడకపోవడంతో ఐదుగురు బ్యాట్స్‌మెన్స్ నాటౌట్‌గా నిలిచారు. దీనిపై పుకార్లు వచ్చాయి. దీని తర్వాత, బేల్స్ రూపకల్పనపై ఐసీసీ మరింత దృష్టి సారించింది.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com